దర్శించండి - తరించండి
స్వయంభు శ్రీ వరసిద్ధి వినాయకస్వామి వారి దేవస్థానం
కాణిపాకం, ఐరాల (మం), చిత్తూరు జిల్లా.
సత్య ప్రమాణాలకు, ప్రత్యక్ష నిదర్శనం...
శ్రీ వరసిద్ధి వినాయక స్వామి దేవస్థానం శ్రీ స్వామి వారి
శాశ్వత అన్నదాన ట్రస్టులో భాగస్వామ్యం కండి. మీ విరాళాలను ఆన్‌లైన్‌లో కూడా పంపవచ్చు.
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, కాణిపాకం బ్రాంచ్
A/c No. 30178925930, IFSC No. SBIN0010105
మరిన్ని వివరాలకు : 08573-281112, 281747


# వార్తాప్రభ

RNI No. APTEL/2004/12176
epaper : https://varthaprabha.com
సమగ్ర వార్తా దినపత్రిక
విజయవాడ, హైదరాబాద్ నుండి ప్రచురణ


నందన్ ఎలక్ట్రానిక్స్
సెల్ నెం. 9949010118
డీలర్స్ ఇన్ : సెక్యూరిటీ సిస్టం, సీసీ కెమెరాస్, బయోమెట్రిక్ అండ్ ఫైర్ సేఫ్టీ
UNICAM SYSTEMS
CP PLUS enhancing vision
Panasonic HIKVISION
Opp. Water Tank, Durga Nagar Junction, Mailrdevpally, Hyderabad-05


| విజయవాడ | సంపుటి : 24 | సంచిక : 218 | ది. 5-11-2025 | బుధవారం | పేజీలు : 8 | వెల : రూ.1/- |
|---|---|---|---|---|---|---|
| VIJAYAWADA | Vol.No : 24 | Issue No : 218 | Date : 5-11-2025 | Wednesday | Pages : 8 | Rs.1/- |


### ఏపీ పల్లెల్లో రోడ్ల నిర్మాణానికి కేంద్రం భారీ నిధులు

# పవన్ కల్యాణ్ కీలక ప్రకటన

- ఆంధ్రప్రదేశ్ గ్రామీణ రహదారులకు కేంద్రం భారీ చేయూత
- ప్రత్యేక సాయం కింద రూ.2000 కోట్లు మంజూరు
- పనుల నాణ్యతపై రాజీపడొద్దని అధికారులకు పవన్ కల్యాణ్ ఆదేశం



**విజయవాడ,నవంబర్ 4 (వార్తాప్రభ) :** ఆంధ్రప్రదేశ్‌లోని గ్రామీణ రహదారుల రూపురేఖలను మార్చే దిశగా కేంద్ర ప్రభుత్వం మరో అడుగు వేసింది. రాష్ట్రంలోని పల్లెల్లో దెబ్బతిన్న పంచాయతీరాజ్ రోడ్ల పునర్నిర్మాణం కోసం 'స్పెషల్ అసిస్టెన్స్ ఫర్ క్యాపిటల్ ఇన్వెస్ట్‌మెంట్' (సాస్కి) పథకం కింద రూ.2,000 కోట్లు మంజూరు చేసింది. ఈ నిధులతో గ్రామాల్లో రహదారుల వ్యవస్థను మెరుగుపరచనున్నట్లు డిప్యూటీ సీఎం, పంచాయతీరాజ్ శాఖ మంత్రి పవన్ కల్యాణ్ వెల్లడించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రహదారుల నిర్మాణంలో నాణ్యత విషయంలో ఎలాంటి రాజీ పడే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. పనులు చేపట్టే కాంట్రాక్టర్లు, ఇంజినీరింగ్ అధికారులు నిర్దేశించిన ప్రమాణాలకు అనుగుణంగా పనిచేయాలని ఆదేశించారు. నిర్మాణం ప్రారంభమైనప్పటి నుంచి పలు దశల్లో నాణ్యతను తనిఖీ చేయడం తప్పనిసరి అని తెలిపారు. ప్రమాణాలకు విరుద్ధంగా పనులు చేపట్టినా, ఏవైనా అవకతవకలు జరిగినట్టు తేలినా కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. అలాగే, పుట్టపర్తిలో జరగనున్న శ్రీ సత్య సాయిబాబా శత జయంతి ఉత్సవాలను దృష్టిలో ఉంచుకుని అక్కడి పంచాయతీరాజ్ రహదారుల అభివృద్ధికి ప్రత్యేకంగా రూ.35 కోట్లు కేటాయించినట్లు పవన్ కల్యాణ్ తెలిపారు. కేంద్రంలో ప్రధాని నరేంద్ర మోదీ సహకారం, రాష్ట్రంలో ముఖ్యమంత్రి చంద్రబాబు మార్గదర్శకత్వంతో ప్రతి గ్రామానికీ పటిష్టమైన, దీర్ఘకాలం మన్నే రహదారులను అందించడమే తమ ప్రభుత్వ లక్ష్యమని ఆయన పేర్కొన్నారు.

# 4 వేల మందిని కలిసిన మంత్రి నారా లోకేశ్

- మంత్రి నారా లోకేష్ 70వ రోజు ప్రజాదర్బార్ నిర్వహణ
- నాలుగు గంటల్లో సుమారు 4 వేల మందిని కలిసిన మంత్రి నారా లోకేశ్
- రాష్ట్ర నలుమూలల నుంచి తరలివచ్చి సమస్యలు తెలిపిన ప్రజలు
- వైసీపీ పాలనలో అన్యాయం జరిగిందంటూ పలువురి ఆవేదన
- ఉద్యోగ, కార్మిక సంఘాల నుంచి పలు విజ్ఞప్తులు
- అందరికీ అండగా ఉంటానని హామీ



**మంగళగిరి, నవంబర్ 4 (వార్తాప్రభ) :** రాష్ట్ర మానవ వనరుల అభివృద్ధి, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ నిర్వహిస్తున్న ప్రజాదర్బార్ కార్యక్రమం 70వ రోజుకు చేరుకుంది. మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయం మంగళవారం మరోసారి జనసంద్రంగా మారింది. మంత్రిని కలిసి తమ సమస్యలను విన్నవించుకునేందుకు రాష్ట్రం నలుమూలల నుంచి వేలాదిగా ప్రజలు, కార్యకర్తలు, వివిధ సంఘాల ప్రతినిధులు తరలివచ్చారు. సుమారు నాలుగు గంటల పాటు సాగిన ఈ కార్యక్రమంలో మంత్రి లోకేశ్ దాదాపు 4 వేల మందికి పైగా ప్రజలను స్వయంగా కలిసి వారి సమస్యలను ఓపికగా విన్నారు. ప్రతి ఒక్కరినీ పేరుపేరునా ఆప్యాయంగా పలకరిస్తూ వారి నుంచి వినతిపత్రాలు స్వీకరించారు. సమస్య తీవ్రతను బట్టి అక్కడికక్కడే అధికారులకు ఫోన్ ద్వారా ఆదేశాలు జారీ చేశారు. కూటమి ప్రభుత్వంలో ప్రతి ఒక్కరి సమస్యను పరిష్కరించే బాధ్యత తమదని, అందరికీ అండగా నిలుస్తామని ఆయన భరోసా ఇచ్చారు. ప్రజాదర్బార్‌కు వచ్చిన వారిలో అధికశాతం మంది గత వైసీపీ ప్రభుత్వంలో తాము ఎదుర్కొన్న కష్టాలను, అన్యాయాలను మంత్రి దృష్టికి తీసుకువచ్చారు.



**వైసీపీ పాలనలో అన్యాయం జరిగిందంటూ ఫిర్యాదులు...** గత ప్రభుత్వంలో తమపై అక్రమ కేసులు బనాయించారని, ఆస్తులు లాక్కున్నారని పలువురు ఆవేదన వ్యక్తం చేశారు. వైసీపీ నేతల ప్రోద్బలంతో తన భూమిని బలవంతంగా రిజిస్ట్రేషన్ చేసుకున్నారని శ్రీకాకుళం జిల్లాకు చెందిన టీడీపీ కార్యకర్త దనపాన హరికృష్ణ మంత్రి లోకేశ్ కు ఫిర్యాదు చేశారు. గుంటూరు జిల్లా కాకుమానుకు చెందిన మెరిగల రవిబాబు, తన వారసత్వ భూమిని వైసీపీ కార్యకర్త కబ్జా చేసేందుకు ప్రయత్నిస్తున్నాడని, పోలీసులు స్పందించడం లేదని వాపోయారు. టీడీపీ సానుభూతిపరుడినే కారణంతో అతిథి అధ్యాపకుడి ఉద్యోగం నుంచి తొలగించారని కర్నూలు జిల్లాకు చెందిన ఉలిద్ర రవి మంత్రికి తన గోడును వెళ్లబోసుకున్నారు. ఈ ఫిర్యాదులపై విచారణ జరిపి తగిన న్యాయం చేస్తామని లోకేశ్ హామీ ఇచ్చారు.

**ఉద్యోగ, కార్మిక సంఘాల వినతులు..** రాష్ట్రవ్యాప్తంగా పలు ఉద్యోగ, కార్మిక సంఘాల ప్రతినిధులు కూడా మంత్రిని కలిసి తమ సమస్యలను విన్నవించారు. వైద్య ఆరోగ్యశాఖలో ఖాళీగా ఉన్న హెల్త్ అసిస్టెంట్ (మేల్) పోస్టులను భర్తీ చేయాలని అన్ ఎంప్లాయిస్ పారా మెడికల్ హెల్త్ అసిస్టెంట్ అసోసియేషన్ కోరింది. ఏపీ జెన్ కో, ట్రాన్స్ కో, డిస్కమ్స్‌లో పనిచేస్తున్న 23,500 మంది కాంట్రాక్టు కార్మికుల సేవలను క్రమబద్ధీకరించి, వేతన సవరణ చేయాలని ఆంధ్ర రాష్ట్ర పవర్ ఎంప్లాయిస్ యూనియన్ ప్రతినిధులు విజ్ఞప్తి చేశారు.

**స్థానిక సమస్యలపైనా వెల్లువెత్తిన విజ్ఞప్తులు..** నల్లమల అటవీ ప్రాంతంలోని చెంచు గూడెంలలో కొత్త పాఠశాలలు మంజూరు చేయాలని గిరిజన సంఘం ప్రతినిధులు కోరారు. చిత్తూరు జిల్లా బైరెడ్డిపల్లి మండలంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల ఏర్పాటు చేయాలని స్థానికులు విన్నవించారు. విజయవాడ గ్రామీణ ప్రాంతంలో ప్రభుత్వ స్థలాన్ని ఆక్రమించి అక్రమ నిర్మాణాలు చేపడుతున్న వారిపై చర్యలు తీసుకోవాలని గరిమెళ్ల అనిల్ కుమార్ ఫిర్యాదు చేశారు.

# నువ్వా..నేనా!

### ఊపందుకున్న ప్రచార పర్వం
### మారుతున్న రాజకీయ సమీకరణలు




**హైదరబాద్,నవంబర్ 4 (వార్తాప్రభ) :** జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల పోలింగ్ తేదీ సమీపిస్తున్న కొద్దీ రాజకీయ సమీకరణలు మారుతున్నాయి. సర్వేల పేరిట మౌత్ టాక్ ఓటర్లను ఉక్కిరిబిక్కిరి చేస్తోంది. ప్రధాన పక్షాలు ప్రత్యర్థుల బలహీనతలను ప్రచారాస్త్రాలుగా చేసుకొని ఓటర్ల ఆలోచన విధానంలో మార్పు తెచ్చేందుకు పాట్లు పడుతున్నాయి. వ్యూహాలు, ప్రతివ్యూహాలతో బలమైన సామాజిక వర్గాలను అనుకూలంగా తమకు మల్చుకునేందుకు తీవ్ర ప్రయత్నాలు కొనసాగిస్తున్నాయి. ఆయా పక్షాల అగ్రనేతలు ప్రచార రంగంలోకి దిగడంతో మాటలు తూటాలు పేలుతున్నాయి. రోడ్ షోలు, కార్నర్ సభలకు పోటాపోటీగా జనసమీకరణలతో ప్రచార పర్వం ఊపందుకుంది. మరోవైపు క్షేత్ర స్థాయిలో ఓటర్లను గాలం వేసే ప్రయత్నాలు ముమ్మరమయ్యాయి. ప్రధాన పక్షాల బూత్‌ల వారీగా బాధ్యులు ఓటరు స్లిప్‌లు పంపిణీ చేస్తుండగా, మరో పక్షం మాత్రం దూకుడు పెంచి స్లిప్‌తో పాటు కొంత నగదు అడ్వాన్స్‌గా అందిస్తున్నట్లు ప్రచారం సాగుతోంది.

**కాంగ్రెస్‌కు ప్రతిష్టాత్మకం..** అధికార కాంగ్రెస్ పార్టీ జూబ్లీహిల్స్ ఉప ఎన్నికను ఇజ్జత్‌గా సవాల్ తీసుకొని వ్యూహాత్మకంగా అడుగులు వేస్తున్నా.. మారుతున్న ప్రజానాడిని సీరియస్‌గా తీసుకున్నట్లు తెలుస్తోంది. ప్రత్యర్థుల మౌత్ టాక్ ప్రభావం ఓటర్లపై పడకుండా ముమ్మర ప్రయత్నాలు చేస్తోంది. ఏకంగా సీఎం రేవంత్ రెడ్డి ఉప ఎన్నికను ఆషామాసిగా తీసుకోవద్దని పార్టీ భవిష్యత్ దృష్ట్యా బూత్ స్థాయి మేనేజ్‌మెంట్ పకడ్బందీగా జరిగేలా చర్యలు చేపట్టాలని మంత్రులకు దిశానిర్దేశం చేశారు. అధికారంలో వచ్చిన తర్వాత రెండో ఉప ఎన్నిక కావడంతో కంటోన్మెంట్ మాదిరిగా జూబ్లీహిల్స్‌లో గెలుపు బావుటా ఎగురవేసి పరువు దక్కించుకునేందుకు ముమ్మరం ప్రయత్నాలు చేస్తోంది. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో జూబ్లీహిల్స్ ఫలితాన్ని రెండేళ్ల పాలనపై ప్రజా తీర్పుగా చూపించే వ్యూహంతో అడుగులు వేస్తోంది. ఏ చిన్న అవకాశాన్ని కూడా వదలకుండా పావులు కదుపుతోంది. నియోజకవర్గంలో గత పదేళ్ల వైఫల్యాలను ఎత్తిచూపుతూ అభివృద్ధి సెంటిమెంట్‌ను ప్రజల్లోకి చొప్పించే ప్రయత్నం చేస్తోంది. బిసి, యువకుడు అయినా కాంగ్రెస్ అభ్యర్థి పేదల యువ నాయకుడిగా ముందుకు సాగుతున్నారు.

**వ్యూహాత్మకంగా బీఆర్ఎస్..** బీఆర్ఎస్ జూబ్లీహిల్స్ ఉప ఎన్నికను పార్టీ భవిష్యత్తుతో ముడిపెట్టి చావోరేవోగా పరిగణిస్తోంది. ప్రత్యర్థుల మౌత్ టాక్‌కు అడ్డకట్ట వేసి ఎదురుదాడితో ఓటర్లను ఆకర్షించే విధంగా ప్రయత్నాలు చేస్తోంది. ప్రధానంగా రెండేళ్లలో ఆరు గ్యారంటీల బాకీ కార్డు ప్రయోగిస్తోంది. అధికారం కోల్పోయిన తర్వాత రెండో ఉప ఎన్నిక కావడంతో కంటోన్మెంట్ మాదిరిగా కాకుండా సిట్టింగ్ స్థానం పదిలం చేసుకొని పార్టీ బంగారు భవిష్యత్‌కు సంకేతం ఇవ్వాలని భావిస్తోంది. మూడు పర్యాయాలు ప్రాతినిధ్యం వహించిన సిట్టింగ్ స్థానం కావడంతో సానుభూతితో గట్టి ఓటు బ్యాంక్ పదిలపర్చుకునేందుకు వ్యూహాత్మకంగా పావులుకదుపుతోంది. పార్టీ యంత్రాంగాన్ని మొత్తం రంగంలో దింపి రెండేళ్ల కాంగ్రెస్ వైఫల్యాలను ప్రధాన ప్రచారా హా స్త్రాలుగా సంధిస్తోంది. బి.ఆర్.ఎస్. అభ్యర్థి సెంటిమెంట్ గా ముందుకు సాగుతున్నారు.

**పట్టు కోసం కమలదళం.** జూబ్లీహిల్స్‌లో పాగా వేసేందుకు బీజేపీ సర్వశక్తులూ ఒడ్డుతోంది. ప్రధాని మోదీ చరిష్మా, హిందూత్వ ఎజెండా ప్రయోగిస్తూ ఓటర్లను ఆకర్షించే పనిలో పడింది. రాష్ట్రంలో టార్గెట్- 2028గా పావులు కదుపుతున్నా... పత్యర్థులకు దీటుగా ప్రచారంలో మాత్రం వెనుకబడినట్లు తెలుస్తోంది.

కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి తాను ప్రాతినిధ్యం వహిస్తున్న సికింద్రాబాద్ పార్లమెంట్ నియోజకవర్గంలోని అసెంబ్లీ సెగ్మెంట్ కావడంతో ఎన్నికల ప్రచారాన్ని తన భుజస్కంధాలపై వేసుకున్నారు. ప్రధానంగా రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలు, మజ్లిస్‌తో కాంగ్రెస్ మిలాఖత్‌పై ప్రచారంతో ఓటర్లను ఆకర్షించే పనిలో పడ్డారు.

# మొంథా తుపాన్‌లో నష్టపోయిన ప్రతి రైతును ఆదుకోవాలి - జగన్

- రైతులకు న్యాయం చేసే వరకు పోరాడతాం
- రైతుల పక్షాన నిలుస్తాం... వారికి తోడుగా ఉంటాం- జగన్



**ఆకుమర్రులాకు/కృష్ణాజిల్లా,నవంబర్ 4 (వార్తాప్రభ) :** వ్యవసాయం దండగ అన్న సీఎం చంద్రబాబు అదే ధోరణితో వ్యవహరిస్తున్నారని, రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత ఈ 18 నెలల్లో దాదాపు 16 ప్రకృతి వైపరీత్యాలు సంభవించాయని, దాంతో రైతులకు నష్టం కలుగుతోందని, అయినా ఏ ఒక్క రైతును ఆదుకున్న దాఖలా లేదని మాజీ ముఖ్యమంత్రి, వైయస్సార్‌సీపీ అధ్యక్షుడు శ్రీ వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి వెల్లడించారు. మొక్కుబడిగా చాలా తక్కువగా పెట్టుబడి సాయం, ఉచిత పంటల బీమా రద్దు, ఇన్‌పుట్ సబ్సిడీ రద్దు, పంటలకు లేని కనీస మద్దతు ధర, రైతులకు తగిన యూరియా కూడా సరఫరా చేయకపోవడం, చివరకు పంటలు కూడా కొనేవారు లేకపోవడంతో.. రాష్ట్రంలో ఈ కూటమి ప్రభుత్వంలో రైతులు నానా అగచాట్లు పడుతున్నారని ఆయన తెలిపారు. ఇప్పుడు తుపాన్‌లో నష్టపోయిన రైతును ప్రభుత్వం ఆదుకోవాలని, వారికి న్యాయం జరిగే వరకు పోరాడతామని, రైతులకు అండగా వైయస్సార్‌సీపీ నిలుస్తుందని శ్రీ వైయస్ జగన్ ప్రకటించారు. మొంథా తుపాన్ వల్ల నష్టపోయిన పంటలు పరిశీలించడంతో పాటు, రైతులను పరామర్శించేందుకు శ్రీ వైయస్ జగన్ కృష్ణా జిల్లా పెనమలూరు, పెడన, పామర్రు, మచిలీపట్నం నియోజకవర్గాలలో పర్యటించారు. తాడేపల్లి నుంచి బయలుదేరిన ఆయనకు అడుగడుగునా జనం నీరాజనం పలికారు. మరోవైపు ప్రతిచోటా పోలీసులు అడ్డుకునే ప్రయత్నం చేశారు. అయినా రోప్‌పార్టీలు, బారికేడ్లు ఛేదించుకుని జనం, అభిమానులు తరలిరాగా, రైతులు తమ గోడు చెప్పుకున్నారు.



**కాళ్లకు చెప్పులు కూడా లేకుండా.. పొలాల్లోకి:** కాళ్లకు చెప్పులు కూడా లేకుండా, పంట పొలాల్లోకి దిగిన శ్రీ వైయస్ జగన్, రైతులతో మమేకం అయ్యారు. తుపాన్‌లో నష్టపోయిన పంటలను స్వయంగా చూశారు. రైతులతో మాట్లాడి వారి బాధలు ఆరా తీశారు. వారి ప్రతి కష్టాన్ని, ఇబ్బందిని సావధానంగా విన్నారు. వారికి న్యాయం జరిగేలా చూస్తామని భరోసా ఇచ్చారు. చివరగా పెడన నియోజకవర్గం, గూడూరు మండలం, ఆకుమర్రులాకు వద్ద రైతులను కలుసుకున్న ఆయన, వారి బాధలు, కష్టాలు తెలుసుకున్నారు. అనంతరం అక్కడే మీడియాతో మాట్లాడారు.


**మహారాజశ్రీ గౌ నందిగామ ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో**

E. A : 86/ 2025 in E. P NO : 10/2022 in O.S /189/2019

Between

సింగంశెట్టి సురేష్ బాబు
-----పిటీషనర్ /D.hr/వాది

and

చింత సురేష్
-----రెస్పాండెంట్ /J.dr/ ప్రతివాది

చింతా సురేష్ అనే మీపై పై నెంబర్ గల దావాలో రెస్పాండెంట్ / J.dr / ప్రతివాదిగా యున్నారు పై నెంబర్ దావ ప్రస్తుతం S.P మరియు E.C కి ఉన్నది. మీకు శ్రీ కోర్టు వారు అనేకసార్లు నోటీసులు పంపించగా మీరు తీసుకోనందున శ్రీ కోర్టు వారు EA 86/ 2025 ది 24 /10 /2025 వ తేదీన పత్రిక ప్రకటన ద్వారా మీకు తెలియపరచమని ఆర్డర్ చేయగా శ్రీ కోర్టు వారి ఆర్డర్ ప్రకారం రెస్పాండెంట్ / J.Dr / ప్రతివాది అయిన మీరు పత్రిక ప్రకటన ద్వారా పై నెంబర్లు గల ధావాలో ఈ నోటీసు ప్రకటన చేయుచున్నాము. ఈ నోటీసు ద్వారా మీరు స్వయంగా గాని మీ న్యాయవాది గారి ద్వారా గాని శ్రీ కోర్టుకు 14/ 11 /2025 వ తేదీన ఉదయం గం 10:30 నిమిషాలకు హాజరుకావాలని హాజరు కానీ ఎడల శ్రీ కోర్టు వారు మీ పరోక్షంగా తీసుకునే చర్యలకు మీరు బద్ధులగుదురు అని మీకు తెలియ చేయుచున్నాము

//By Court order//

ఇట్లు :
**వేల్పుల స్వామి**
**మంగళపూడి ముక్తేశ్వరరావు**
**న్యాయవాదులు, నందిగామ**
**సెల్ : 9290501750**
నందిగామ
ది : 5-11-2025



**IN THE COURT OF THE PRINCIPAL JUNIOR CIVIL JUDGE KRISHNA, MACHILIPATNAM**

EP NO : 11/2025
IN
O.S NO : 3/2024

Between :
Kaadi Jyothi Swaroop
-----------D.Hr
And
Chitturi Arjunarao
-----------J.Dr

TO,
J.Dr : చిట్టూరి అర్జునరావు
S/o. పూర్ణచంద్రరావు
R/o. D.No.7/SF, 242, 243-1
వెంకటేశ్వర కాంప్లెక్స్,
మున్సిపాల్ వార్డు నెం.7,
రెవెన్యూ వార్డు నెం.2,
గొడుగుపేట, మచిలీపట్నం.

పై నెంబరు E.P. లో J.Dr అయిన మీకు శ్రీ కోర్టు వారు ఎన్ని పర్యాయములు నోటీసులు పంపిననూ తీసుకోనందున పేపర్ ద్వారా నోటీసు ఉత్తర్వులు ఇచ్చియున్నారు. వాయిదా ది.11-11-2025 నకు అయి ఉన్నది. కావున సదరు వాయిదా తేదీన ఉదయం గం.10.30ని॥లకు మీరు స్వయంగా గానీ లేదా న్యాయవాది గారి ద్వారా గానీ పై కోర్టు వారి ఎదుట హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకొనవలెను లేని యెడల మీకు పరోక్షమున విచారించి తీర్మానించబడునని ఇందుమూలముగా మీకు తెలియజేయడమైనది.

**(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారము)**
**వాయిదా తేది : 11-11-2025**

ఇట్లు:
**O.S.A. SIVA KUMAR**
**Advocate For D.Hr**
**Machilipatnam**



**మహారాజశ్రీ కృష్ణా జిల్లా మచిలీపట్నం ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో**

E. P. No. 19 /2025
in
O. S. No. 294 /2021

Between:
చలమలశెట్టి శ్రీనివాసరావు
-----D. Hr
మరియు
మురాల అశోక్ కుమార్
-----J.Dr

TO.,
J. Dr :- మురాల అశోక్ కుమార్,
S/o. వెంకటేశ్వర రావు, డోర్ నెం. 15-551-5,ఫ్లాట్ నెం. 38, L.P. No.22/87, పంచాయతీ రాజ్ కాలనీ, మాచవరం, మచిలీపట్నం.

పై నెంబరు E. P. లో J. Dr అయిన మీకు నోటీసు అమలు నిమిత్తం ది 14.11.2025 వ తేదీకి వాయిదా అయియున్నది. కావున సదరు వాయిదా రోజున ఉదయం గం. 10.30ని. లకుపై కోర్టు వారి యెదుట మీరు స్వయంగా గానీ లేదా న్యాయవాది ద్వారాగానీ హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకొనగలరు. లేని యెడల మీపరోక్షమున తదుపరి గ్రంధములు జరుపబడునని ఇందుమూలంగా తెలియ చేయడమైనది.

**(శ్రీకోర్టు వారి ఉత్తర్వులప్రకారం)**
**వాయిదా తేదీ : 14-11-2025**

**పేర్ని సురేష్ బాబు**
**D.Hr తరపున న్యాయవాది**
**మచిలీపట్నం.**


# ఎంపీ చిన్ని, ఎమ్మెల్యే కొలికపూడి వివాదంపై టీడీపీ క్రమశిక్షణ కమిటీ విచారణ

- కమిటీ ముందు హాజరై వివరణ ఇచ్చిన ఎమ్మెల్యే కొలికపూడి
- త్వరలోనే కమిటీ ముందుకు రానున్న ఎంపీ కేశినేని చిన్ని
- టికెట్ కోసం రూ.5 కోట్లు తీసుకున్నారంటూ కొలికపూడి ఆరోపణలు
- ఆరోపణలను తీవ్రంగా ఖండించిన కేశినేని చిన్ని
- అధినేత చంద్రబాబు తీవ్ర ఆగ్రహం



**మంగళగిరి,నవంబర్ 4 (వార్తాప్రభ) :** తెలుగుదేశం పార్టీలో విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని), తిరువూరు ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు మధ్య చెలరేగిన వివాదం క్రమశిక్షణ కమిటీ ముందుకు చేరింది. పార్టీ అధినేత చంద్రబాబు ఆదేశాల మేరకు నేడు మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో క్రమశిక్షణ కమిటీ విచారణ చేపట్టింది. ఈ విచారణకు ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు హాజరై, సుమారు నాలుగు గంటల పాటు కమిటీ సభ్యులకు తన వాదనను లిఖితపూర్వకంగా వివరించారు. అనంతరం ఆయన అక్కడి నుంచి వెళ్లిపోయారు. ఆ తర్వాత ఎంపీ కేశినేని చిన్ని కూడా కమిటీ ముందు హాజరై వివరణ ఇవ్వనున్నారు.

**వివాదానికి దారితీసిన ఆరోపణలు..** గత ఎన్నికల్లో తిరువూరు ఎమ్మెల్యే టికెట్ కోసం తన నుంచి కేశినేని చిన్ని రూ.5 కోట్లు డిమాండ్ చేసి తీసుకున్నారంటూ కొలికపూడి శ్రీనివాసరావు సంచలన ఆరోపణలు చేసిన విషయం తెలిసిందే. ఇందుకు సంబంధించిన బ్యాంకు స్టేట్‌మెంట్లను కూడా ఆయన తన వాట్సాప్ స్టేటస్‌లో పోస్ట్ చేశారు. ఈ పోస్టులు పార్టీలో పెద్ద దుమారం రేపాయి.

**ఘాటుగా స్పందించిన కేశినేని చిన్ని..** కొలికపూడి ఆరోపణలపై ఎంపీ కేశినేని చిన్ని తీవ్రంగా స్పందించారు. తనపై ఎవరు పడితే వారు ఆరోపణలు చేస్తే ప్రజలు నమ్మరని, తన క్యారెక్టర్ వేరని ఘాటుగా సమాధానమిచ్చారు. "పొద్దున్నే దేవినేని అవినాష్‌లా, మధ్యాహ్నం పేర్ని నానిలా, సాయంత్రం కేశినేని నానిలా ఉండే వ్యక్తిని కాదు," అంటూ వ్యాఖ్యానించారు. 12 నెలల పాటు తనను దేవుడని పొగిడిన కొలికపూడి, ఇప్పుడు దెయ్యం అని ఎందుకు అంటున్నారో ఆయనే చెప్పాలని ఎద్దేవా చేశారు. ఆయన అపరిపక్వతతోనే ఇలాంటి వ్యాఖ్యలు చేస్తున్నారని, ఈ విషయాన్ని పార్టీ అధిష్ఠానం చూసుకుంటుందని స్పష్టం చేశారు.

**రంగంలోకి అధిష్ఠానం..** ఇద్దరు కీలక నేతలులిలిలి బహిరంగంగా ఒకరిపై ఒకరు విమర్శలు చేసుకోవడం పార్టీ ఐక్యతకు భంగం కలిగిస్తుందని భావించిన టీడీపీ అధినేత చంద్రబాబు, ఈ వ్యవహారంపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆయన ఆదేశాలతోనే పల్లా శ్రీనివాసరావు, కొనకళ్ల నారాయణరావు, వర్ల రామయ్య, ఎంఏ షరీఫ్, పంచుమర్తి అనురాధ వంటి సీనియర్ నేతలతో కూడిన క్రమశిక్షణ కమిటీ విచారణ ప్రారంభించింది. కమిటీ తన నివేదికను త్వరలోనే చంద్రబాబుకు సమర్పించనుంది. పార్టీలో క్రమశిక్షణ ఉల్లంఘనను సహించేది లేదని స్పష్టం చేస్తున్న అధినాయకత్వం, ఈ విషయంలో కఠిన చర్యలు తీసుకునే అవకాశం ఉందని రాజకీయ వర్గాల్లో చర్చ జరుగుతోంది.

# ప్రజలకు ఇచ్చిన హామీలను మరచి మోసం చేస్తున్న కాంగ్రెస్

***అభివృద్ధి ప్రదాత ప్రధాని మోడీకి జూబ్లీహిల్స్ గెలిచి బహుమతిగా ఇద్దాం***

***బిజెపి నేత రవి కుమార్ యాదవ్***



**శేరిలింగంపల్లి,నవంబర్ 4 (వార్తాప్రభ):**జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ప్రచార పర్వంలో భాగంగా మంగళవారం బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు,శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంటెస్టెడ్ ఎమ్మెల్యే రవికుమార్ యాదవ్,గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి,బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి లంకల దీపక్ రెడ్డి తో కలిసి షేక్ పేట్ డివిజన్ పరిధిలోనీ లక్ష్మీ నగర్ కాలనీ,అంబేద్కర్ నగర్ ప్రాంతంలో ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించారు.ఆప్యాయత పలంకరింపులతో ప్రజలు ఘనస్వాగతం పలకగా వారి సమస్యలు తెలుసుకుంటూ,కాంగ్రెస్,బీఆర్ఎస్ మోసాలను వివరిస్తూ పాదయాత్ర సాగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడినప్పటి నుంచి ప్రజలకు ఇచ్చిన హామీలను మరచి ప్రజలను మోసం చేస్తోంది.యువతకు ఉద్యోగాలు, గృహ నిర్మాణ హామీలు,మహిళలకు భద్రత వంటి అంశాల్లో పూర్తిగా వైఫల్యం చవిచూసింది.ప్రజల సమస్యలు పరిష్కరించకుండా కేవలం రాజకీయ లాభాల కోసమే నడిచే కాంగ్రెస్ నాయకులను ప్రజలు గుర్తించి బుద్ధి చెప్పాలి అని తెలిపారు.పన్నెండేళ్లుగా ఇరు పార్టీలను నమ్మి ప్రజలు ఓటు వేసినా,నాయకులు మాత్రమే సంపన్నులై సుఖంగా ఉన్నారని,కానీ జూబ్లీహిల్స్ ప్రజలు మాత్రం ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు.ప్రజలను మోసం చేసిన కాంగ్రెస్,బీ ఆర్ ఎస్ పార్టీలకు చరమగీతం పాడి,అభివృద్ధి చేయగలిగే మోదీ పాలనను జూబ్లీహిల్స్‌కు అందించేందుకు బీజేపీని గెలిపించాలని పిలుపునిచ్చారు. నవంబర్ 11న జరగబోయే ఉప ఎన్నికల్లో ప్రజల జీవితాలకు భరోసానిచ్చిన బీజేపీకి మద్దతు తెలుపుతూ,1వ నెంబర్ కమలం గుర్తుకు ఓటు వేసి లంకల దీపక్ రెడ్డి ని భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు.బీజేపీ మాత్రమే ప్రజలతో మమేకమై,వారి సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపగల పార్టీ.దేశవ్యాప్తంగా అభివృద్ధి దిశగా భారత్‌ను ముందుకు తీసుకువెళ్తున్న ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వం ప్రజలకు విశ్వాసం కలిగించింది.అదే మార్గంలో మన రాష్ట్రం కూడా అభివృద్ధి చెందాలంటే,ఈ ఉప ఎన్నికల్లో బీజేపీకి ఓటు వేయడం ద్వారా ప్రజలు తమ బాధ్యతను నిర్వర్తించాలి అన్నారు.ఈ కార్యక్రమంలో గచ్చిబౌలి డివిజన్ అధ్యక్షులు శివ సింగ్ రాందీన్,షేక్ పేట్ డివిజన్ అధ్యక్షులు రాకేష్,బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు రఘునాథ్,రాష్ట్ర నాయకులు వసంత కుమార్ యాదవ్, స్వామి గౌడ్,సురేందర్, అనిల్ గౌడ్,వరలక్ష్మి ధీరజ్,బూత్ అధ్యక్షులు శ్రీనివాస్ సీనియర్ నాయకులు సంజీవ్,దయాకర్,అరుణ్ గౌడ్, సురేష్, శేఖర్,దుర్గా రామ్,శ్యామ్ యాదవ్,దినేష్ యాదవ్,విజయ్, రాఘవేంద్ర,స్థానిక బీజేపీ నాయకులు,బూత్ అధ్యక్షులు,కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తా : ఎమ్మెల్యే



**కుత్బుల్లాపూర్, నవంబర్ 4, (వార్తాప్రభ) :** కుత్బుల్లాపూర్ 132 – జీడిమెట్ల డివిజన్ "సన్మాన్ ట్రినిటీ విల్లాస్" సంక్షేమ సంఘం సభ్యులు పేట్ బషీరాబాద్ లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి వివేకానంద్ ని మంగళవారం మర్యాదపూర్వకంగా కలిసి కాలనీలోని భూగర్భ డ్రైనేజ్, రోడ్డు సమస్యలపై విన్నవించగా ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...పెరుగుతు న్న జనాభాకు అనుగుణంగా వెలుస్తున్న కొత్త కొత్త కాలనీలలో మౌలిక వసతుల కల్పనకు కృషిచేస్తున్నామన్నారు. రానున్న రోజుల్లో సన్మాన్ ట్రినిటీ విల్లాస్ లో మౌలిక వసతులను కల్పిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ప్రెసిడెంట్ నవీన్ ఎనుముల, ప్రధాన కార్యదర్శి పట్నాయక్, కోశాధికారి ఎం.నితిన్, ఉపాధ్యక్షులు వీరేంద్ర, సభ్యులు సంతోష్, అరుణ్ రెడ్డి, డాక్టర్ ప్రసాద్, రామిరెడ్డి, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## పారిశుద్ధ్య తోనే ప్రజారోగ్యం

**దంతాలపల్లి వైద్యాధికారి కవిత**



**దంతాలపల్లి, నవంబర్ 4 (వార్తాప్రభ):** గ్రామాల్లో పారిశుధ్యం తోనే ప్రజా ఆరోగ్యాన్ని కాపాడవచ్చు అని వైద్యాధికారి డాక్టర్ కవిత అన్నారు. మంగళవారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆశా డే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఇటీవల మొంథా తుపాన్ కారణంగా గ్రామాల్లో పారిశుద్ధ్యం పేరుకుపోయిందని, తుఫాన్ మూలంగా మురుగునీరు నిల్వ లేకుండా చూసుకోవాలన్నారు. గ్రామీణ ప్రాంతంలో పుట్టిన ప్రతి బిడ్డ గ్రోత్ గమనించి తల్లులకు పలు సూచనలు ఇవ్వాలన్నారు. రక్తపోటు,మధుమేహం,క్యాన్సర్ లాంటి పరీక్షల ప్రాముఖ్యతను ప్రజలకు వివరించాలన్నారు.ఆశా వర్కర్లు అవగాహనతో జాతీయ ఆరోగ్య కార్యక్రమాలను ప్రజలకు వివరించి, ఆరోగ్య సేవలను సద్వినియోగం చేసుకునే విధంగా చూడాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ సంజీవరావు,పల్లె దవాఖాన డాక్టర్ వాణి,ఎంఎల్హెచ్పిలు వెంకటేష్, అవినాష్,హెల్త్ సూపర్వైజర్లు సాయి కృష్ణ,భీమా నాయక్, మంగమ్మ,సుజాత,రాధా టిబి నోడల్ సూపర్వైజర్ చలపతిరావు,ఏఎన్ఎంలు సుభద్ర,స్వప్న, విజయ,కవిత,పద్మ తదితరులు పాల్గొన్నారు.

# విజయవంతంగా ముగిసిన దీపావళి మిలన్





**హైదరాబాద్ : నవంబర్ 4 (వార్తాప్రభ ప్రతినిధి)** అగర్వాల్ సమాజ్ హిమాయత్‌నగర్ శాఖకు చెందిన దీపావళి మిలన్ అన్నకూట్ ముగిసింది.అగర్వాల్ సమాజ్ విభయత్ నగర్ శాఖ జియ్యముడలోని రంగనాథ స్వామి ఆలయంలో దీపావళి మిలన్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించింది. మొదటి సెషన్‌లో, రశ్న ఏకమి యొక్క భాన్స్ నల్య నిర్వహించారు. ఇందులో సంజయ్ అగర్వాల్, మనీష్ అద్వాల్, దిలీప్ అవార్, దియక్ కుసార్ గుణ ఆదిత్య అవత్ చాలా అందమైన హమ్ మన్నవర్‌తో భగవంతుని వివాహ వేడుకను నిర్వహించారు. సుమారు 10 కుటుంబాలు ఇందులో పాల్గొని ఆశీస్సులు పొందాయి. కార్యక్రమం రెండవ సెషన్‌లో దీపావళి మిలన్ కింద, అందరూ ఒకరినొకరు పలకరించుకున్నారు. ఈ సందర్భంగా ఆవాల్ సమాజ్ బంగ్నా అధ్యక్షుడు అరిధ్ గుణ ఉపాధ్యాయ సత్తిని శాఖ కార్యాలయ అధికారులు శాంతి పదాను అందించి సత్కరించారు. ఆరతి తర్వాత అందరూ రుచికరమైన అంకూత్‌ను ఆస్వాదించారు. కార్యక్రమం విజయవంతం కావడానికి సంజయ్ అగర్వాల్, దివాల్ ప్రత్యేకంగా సహకరించారు.అగర్వాల్ సమాజ్ అధ్యక్షులు అనిరుధ్ అగర్వాల్ జియముడలో ఉన్న శ్రీ రంగనాథ్ సమాజ్ అధ్యక్షుడు, సహ మంత్రి మనీష్ అగర్వాల్,ప్రరివాల్, కేంద్ర కమిటీ సభ్యుడు బవారియా మంత్రి దినేష్ అప్మల్, ఉపాధ్యక్షుడు ఆనంద్ పిట్టి, అధ్యక్షుడు అధ్యక్షవాల్, అనిల్ అధ్యక్షుడు సంజయ్ అగర్వాల్, డి.పి. అద్వాల్ కార్మికులు సభ్యులను ఉద్దేశించి ప్రసంగించారు.అగర్వాల్ సమాజ్ పుపా ఉపాధ్యక్షుడు రూపేష్ అపర్వాల్, కోశాధికారి వికాస్ అగర్వాల్, సెంట్రల్ తమ అభిప్రాయాలను వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సంజయ్ అగర్వత్, మంత్రి దినేష్ గుప్తా, ఉపాధ్యక్షుడు ఆనంద్ పిట్టి, మంత్రి మనీష్ బాట్, కోశాధికారి వికాస్ అగర్వాల్, కేంద్ర కార్యనిర్వాహక సభ్యుడు రామ బజారియా, నాన్–కోఆర్డినేటర్ డి.పి. అసల్, హిమాయత్‌నగర్ బ్రాంచ్ నుండి కోశాధికారి అచల్ గుప్తా కార్యనిర్వాహక సభ్యుడు అవుట్‌గోయింగ్ రాజ్‌కుమార్ గుప్తా, మాజీ అధ్యక్షుడు పవన్ భువానియా, ఆల్ఫా విశ్వాస్ అగర్వాల్, సలహాదారులు మిడూన్ సాల్ మిట్టల్, శ్యామ్ బహుషా, జగదీష్ అప్వాల్, ధర్మేంద్ర అగర్వాల్, అప్నాన్, మూల్‌చంద్, దౌష్ఠలి స్నేహ్ మిలన్ అప్ఫుట్‌లను నిర్వహించిన బ్రాంచ్ అధ్యక్షుడు సంజయ్ అగర్వాల్, మంత్రి రామ బజోరియా, జోన్ కోఆర్డినేటర్ పి. అగర్వాల్, సుమన్ భులానిమా, ప్రదీప్ గోషాల్, కమల్, ప్రీతి అగర్వాల్, హిమాన్షి , యోగేష్ సంత్రి, ఆదిత్య అగర్వాల్, భరత్ అగర్వాల్, లీనా అగర్వాల్, పూజ మరియు మనీష్ అయల్, దిలియా మరియు నౌరా అవకల్, సునీతప్రసాద్ కార్యక్రమంలో దినేష్ గుప్తా, ఉపాధ్యక్షుడు ఆనంద్ పిట్టి, అగర్వాల్ కార్యనిర్వాహక సభ్యులు పాల్గొన్నారు. గుప్తా, సురితా దూప్తా, కవితా పూష్ణ అగ్రతాత్, ఆదిత్య, అశోక సాత్, రామన్ బన్సల్, ముఖేష్ గుణ, రామ, షాలు పప్ట్, ఉమా పున్, దోషక్ కుమార్ గుప్తా, సురీల్ కుమార్ తిక్రేవాల్ తదితరులు కుటుంబ సమేతంగా హాజరయ్యారు. ఈ కార్యక్రమాన్ని వికాస్ లద్వాత్ సమన్వయం చేశారు.

# భళా ఇండియన్ ఉమెన్ క్రికెట్ ప్లేయర్స్!!

- "వరల్డ్ కప్"లో సత్తా చాటిన మహిళా క్రికెటర్స్
- "వరల్డ్ ఛాంపియన్"గా నిలిచిన మహిళా శక్తి
- ఫైనల్లో సౌత్ ఆఫ్రికాపై విజయం చారిత్రకం
- రామగుండం బిజెపి నేత కందుల సంధ్యారాణి





**పెద్దపల్లి/ గోదావరిఖని: నవంబర్ 4 (వార్తాప్రభ ప్రతినిధి)**భళా ఇండియన్ ఉమెన్ క్రికెట్ ప్లేయర్స్ అని వన్డే ఇంటర్నేషనల్ ఉమెన్ క్రికెట్ వరల్డ్ కప్ 2025 ఛాంపియన్లు అయిన భారతీయ మహిళా క్రికెట్ ప్లేయర్లకు రామగుండం బిజెపి నేత కందుల సంధ్యారాణి శుభాకాంక్షలు తెలిపారు. ఈ మేరకు సోమవారం గోదావరిఖని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బిజెపి ఆధ్వర్యంలో మహిళా క్రికెట్ వరల్డ్ కప్ విజయోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సంధ్యారాణి ముఖ్య అతిథిగా హాజరై కేక్ కట్ చేసి విద్యార్థులకు స్వీట్ తినిపించారు. అనంతరం ఆమె మీడియాతో మాట్లాడుతూ...... వరల్డ్ ఛాంపియన్ గా మహిళా శక్తి నిలిచినది అని అన్నారు. వుమెన్ క్రికెట్ ప్లేయర్లు పూర్తిస్థాయిలో శ్రమించి విజయాన్ని కైవసం చేసుకున్నారని తెలిపారు. ఫైనల్లో సౌత్ ఆఫ్రికాపై విజయం చారిత్రకం అని అన్నారు. విద్యార్థులు సైతం ఈ విజయాన్ని స్ఫూర్తిగా తీసుకొని భారతదేశ కీర్తి పతాకం ఎగురవేసే విధంగా భాగస్వాములు కావాలి అని కోరారు. ఈ విజయోత్సవ వేడుకలలో అపర్ణ, పద్మ, కిషన్, కళ్యాణ్, కుమార్, సురేష్, అధిక సంఖ్యలో విద్యార్థినీ విద్యార్థులు, లెక్చరర్లు పాల్గొన్నారు.

# ఊరును సర్వనాశనం చేస్తావా!!

- ప్రణాళిక లేని అభివృద్ధి ఎవరికోసం
- రామగుండంలో ప్రజాస్వామ్యం చచ్చిపోతున్నది
- బూతు పురాణం పోలీసులపై చర్యలు తీసుకోవాలి
- సామాన్యుడు ప్రశ్నిస్తే బెదిరింపులు, కేసులా
- బీఆర్ఎస్ నాయకులు కౌశిక్ హరి



**పెద్దపల్లి/గోదావరిఖని : నవంబర్ 4 (వార్తాప్రభ ప్రతినిధి)**ఊరును సర్వనాశనం చేస్తావా ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ అని తన స్టయిల్ లో విరుచుకుపడుతూ హాట్ కామెంట్స్ చేశారు బీఆర్ఎస్ నాయకులు కౌశిక్ హరి. ఈ మేరకు గోదావరిఖని ప్రధాన చౌరస్తాలో కూల్చివేతల ప్రాంతాన్ని పరిశీలించి మీడియాతో మాట్లాడారు నాయకులు హరి. ప్రణాళిక లేని అభివృద్ధి ఎవరికోసం అని మీడియా సాక్షిగా ఎమ్మెల్యేను ప్రశ్నించారు. రోడ్లు వెడల్పు ఎన్ని మీటర్లు ఉండాలి, సెట్ బ్యాక్ ఎంత ఉండాలి? అంతర్గత రోడ్ల నిర్మాణం విషయంలో తీసుకోవాల్సిన చర్యలు ఏమిటి అనే అంశాలను పరిగణలోకి తీసుకోకుండా ఇష్ట రీతిన కూల్చుతున్నారని తీవ్ర ఆరోపణలు చేశారు. రామగుండంలో ప్రజాస్వామ్యం చచ్చిపోతున్నది అని తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. బూతు పురాణం పోలీసులపై చర్యలు తీసుకోవాలి అని ప్రభుత్వాన్ని, పోలీసు అధికారులను డిమాండ్ చేశారు. బూతులు తిడుతూ, వీరంగం సృష్టిస్తూ, బెదిరింపు చర్యలకు పాల్పడుతూ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల వలె నడుచుకుంటున్న అంతర్గాం ఎస్ఐ, గోదావరిఖని ఒకటవ పట్టణ సిఐలు ఉద్యోగానికి రాజీనామా చేసి మక్కాన్ సింగ్ సైన్యంలో చేరాలి అని హాట్ కామెంట్స్ చేశారు. సామాన్యుడు ప్రశ్నిస్తే బెదిరింపులు, కేసులా అని ప్రశ్నించారు. ప్రజా పాలన అంటూనే ప్రజా వ్యతిరేక పాలన చేస్తున్న ఎమ్మెల్యేకు రానున్న రోజుల్లో ప్రజా క్షేత్రంలో తగిన గుణపాఠం తప్పదని హెచ్చరించారు నాయకులు కౌశిక హరి.

# మహిళలు ఆర్థికంగా ఎదగటానికి ప్రభుత్వం గొప్ప అవకాశాలు కల్పిస్తుంది.

***లబ్ధిదారులు వాటిని సద్వినియోగం చేసుకుని ఆర్థికంగా ఉన్నతంగా ఎదగాలి - శాసనసభ్యులు అరికెపూడి గాంధీ***



**శేరిలింగంపల్లి,నవంబర్ 4 (వార్తాప్రభ):**ఇందిరమ్మ మైనారిటీస్ మహిళా శక్తి పథకం రేవంతన్న భరోసా కార్యక్రమంలో భాగంగా మియాపూర్ లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ సంస్థ ద్వారా ఉచితంగా 200 మంది మైనారిటీ మహిళ సోదరీమణులకు కుట్టు మిషన్ల ను కార్పొరేటర్లు ఉప్పలపాటి శ్రీకాంత్,మంజుల రఘునాథ్ రెడ్డి,జిల్లా మైనారిటీ వెల్ఫేర్ ఆఫీసర్ నవీన్ కుమార్ రెడ్డి తో కలిసి 200 మంది లబ్దిదారులకు పిఏసీ చైర్మన్ ఆరెకపూడి గాంధీ అందజేశారు.ఈ సందర్భంగా పిఏసీ చైర్మన్ గాంధీ మాట్లాడుతూ ఇందిరమ్మ మైనారిటీస్ మహిళా శక్తి పథకం రేవంతన్న భరోసా పథకం కింద మైనార్టీ సోదరీమణులకు ఉచితంగా 200 మందికి కుట్టు మిషన్లు అందచేయడం చాలా సంతోషకరమైన రోజు అని,పేద మహిళల జీవితాలలో వెలుగులు నింపిన రోజు అని,మహిళలు ఆర్థికంగా ఎదగడానికి గొప్ప అవకాశంను ప్రభుత్వం కలిపించింది అని,మహిళలు తమ స్వంత కాళ్ళ పై నిలబడి కుటుంబ పోషణ కు చేదోడు వాదోడుగా ఉండదుకు ఎంతగానో ఉపయోగపడతాయి అని,ఆర్థికంగా ఎదగాలని మనసారా కోరుకుటుంన్నాను అని పిఏసీ చైర్మన్ గాంధీ తెలియచేసారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మహిళల పక్షపాతి అని,గొప్ప మనసున్న నేత అని, మహిళల సంక్షేమం కొరకు అనేక పథకాలు ప్రవేశపెట్టింది ఒక తెలంగాణ ప్రభుత్వమే అని,కళ్యాణ లక్ష్మి,షాదీ ముబారక్ పథకాలతో ప్రతి ఇంట్లో ఆడబిడ్డ పెండ్లికి భరోసా కల్పిస్తున్నారు.మహిళలు ఆర్థికంగా ఎదగడానికి ఈ కుట్టు మిషన్లు ఎంతగానో ఉపయోగపడతాయి అని పిఏసీ చైర్మన్ గాంధీ తెలియచేసారు.మహిళలను అన్ని రంగాల్లో ముందు నిలిచేలా చేయడమే ఈ ప్రభుత్వ లక్ష్యం అని పిఏసీ చైర్మన్ గాంధీ అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా మైనారిటీ వెల్ఫేర్ రీజినల్ ఆఫీసర్ కులకర్ణి,ఏజీఎం పాసరి,షాజియా బేగం,నజియా బేగం మరియు మాజీ కౌన్సిలర్లు,మాజీ కార్పొరేటర్లు,నాయకులు,కార్యకర్తలు,మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



వార్తా ప్రభ

# హైదరాబాద్

## రైతుల పాలిట దైవం కాంగ్రెస్ ప్రభుత్వం!!

- రైతన్నలను కంటికి రెప్పలా కాపాడుతున్న రేవంత్ సర్కార్
- రైతు సంక్షేమం కోసం శ్రమిస్తున్న ఎమ్మెల్యే
- కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకురాలు మనాలి ఠాకూర్



**పెద్దపల్లి/ పాలకుర్తి : నవంబర్ 4 (వార్తాప్రభ ప్రతినిధి)** రైతుల పాలిట దైవం కాంగ్రెస్ ప్రభుత్వం అని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకురాలు మనాలి ఠాకూర్ హర్షం వ్యక్తం చేశారు. ఈ మేరకు మంగళవారం పాలకుర్తి మండలంలోని వివిధ గ్రామాలలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను మనాలి ప్రారంభించి మీడియాతో మాట్లాడారు. రైతులకు సాగు పెట్టుబడి సాయం అందించడంతో పాటు పండించిన పంటలకు మద్దతు ధరను ప్రభుత్వం కల్పిస్తోందని అన్నారు. గ్రామాల్లో ఎన్నో ఏళ్లుగా ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించేందుకు భూ భారతి చట్టం రెవెన్యూ సదస్సులను ఏర్పాటు చేసి దరఖాస్తులను స్వీకరించిందని, తద్వారా సమస్యలు పరిష్కరించబడ్డాయని అన్నారు. అన్నదాతల అభ్యున్నతికి, సంక్షేమం కోసం రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ అహర్నిశలు పాటు పడుతున్నారని అన్నారు.

## మూసివేసిన రోడ్డును తక్షణమే పునరుద్ధరించాలి.

**అధికారులకు,ప్రజా ప్రతినిధులకు వినతి**





**శేరిలింగంపల్లి,నవంబర్ 4 (వార్తాప్రభ):**శేరిలింగంపల్లి నియోజకవర్గంలో గల మియాపూర్ డివిజన్ లోని దీప్తిశ్రీ నగర్ నుండి మక్త మహబూబ్ పేట్ కు వేసిన సీసీ రోడ్డు ను మక్త ప్రభుత్వ పాఠశాల వద్ద ఓ వ్యక్తి అడ్డుకుని రోడ్డును మూసి వేసి అడ్డుగా రేకులు అడ్డంగా పెట్టాడు.గతంలో కూడా ఇలాగే చేస్తే గ్రామస్తులు ఇటు అధికారులకు,అటు బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రవికుమార్ యాదవ్ కు పిర్యాదు చేయగా రవికుమార్ యాదవ్ అధికారులపై ఒత్తిడి తేవడం తో మూసి వేసిన రోడ్డు ను తిరిగి తెరిచారు.కొన్నాళ్ళు వాహన దారులు రాకపోకలు సాగించారు.కానీ అది ఎంతో కాలం లేకుండానే సదరు వ్యక్తి ఈ స్థలం నాది అంటూ మళ్ళీ మూసి వేసి రోడ్డుకు అడ్డంగా రేకులు పాతాడు.దీంతో రాకపోకలు ఆగిపోయాయి.మక్త గ్రామస్థులు,రెడ్డి కాలని,బీకే ఎన్ క్లేవ్ కాలనీల నుండి చందానగర్, లింగంపల్లి వైపు కు రావాలంటే మియాపూర్ నుండి చుట్టు తిరిగి రావాల్సి ఉందని,దీంతో సమయాభావం ఏర్పడుతుందని వాహన దారులు వాపోతున్నారు.మూసి వేసిన రోడ్డును తెరిచి గ్రామస్తులతో పాటు చుట్టూ పక్కల కాలనీ ప్రజల కష్టాలు తీర్చాలని వారు కోరుతున్నారు.

**హైడ్రా కు పిర్యాదు చేస్తాం – గ్రామస్తులు** ఆక్రమించిన వ్యక్తి పక్కకు తప్పుకోకపోతే తాము జి.హెచ్.ఎం.సి,అధికారులతో పాటు హైడ్రా అధికారుల దృష్టి కి తీసుకెళ్తామని గ్రామస్తులు హెచ్చరించారు.అడ్డుగా పెట్టిన రేకులను తక్షణమే తొలగించాలని కోరారు.

## "హజరత్ జిందాషా మదార్" ఉర్సు షరీఫ్ ఉత్సవాల వాల్ పోస్టర్ ఆవిష్కరణ...



**కుత్బుల్లాపూర్, నవంబర్ 4, (వార్తాప్రభ) :** కుత్బుల్లాపూర్ 128 – చింతల్ డివిజన్ హెచ్.ఎం. టీ హజరత్ జిందా షా మదార్ దర్గాలో ఈనెల 9వ తేదీ నుంచి రెండు రోజుల పాటు నిర్వహించనున్న ఉర్సు ఉత్సవాల వేడుకల వాల్ పోస్టర్ (గోడ ప్రతి) ను మంగళవారం పేట్ బషీరాబాద్ లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ చేతులమీదుగా కమిటీ సభ్యులు ఆవిష్కరింపచేశారు. ఈ కార్యక్రమంలో దర్గా కమిటీ అధ్యక్షులు ఎండి. అబ్దుల్ ఖాదీర్, సభ్యులు ఎండి. రియాజ్, బాబుమియా, ఎండి.రషీద్, గౌస్ భాయ్, కాశిఫ్, చాంద్, షేక్ అలీ తదితరులు పాల్గొన్నారు.

# ఎడిటోరియల్

## ఏపీకి రోల్స్ రాయిస్.. బాబు ప్లాన్ అదిరింది..

ప్రపంచ వ్యాపార వేదికపై మరోసారి ఆంధ్రప్రదేశ్ పేరు వినిపించింది. ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు యూకే పర్యటనలో రోల్స్ రాయిస్ వంటి గ్లోబల్ దిగ్గజాలతో సమావేశమవడం కేవలం పెట్టుబడి కోసమే కాదు అది రాష్ట్ర భవిష్యత్తు దిశను సూచించే ప్రణాళిక. టెక్నాలజీ, పరిశ్రమ, మానవ వనరులు ఈ మూడింటి మేళవింపుతో ఆంధ్రప్రదేశ్‌ను అంతర్జాతీయ తయారీ కేంద్రంగా నిలబెట్టాలన్న చంద్రబాబు లక్ష్యం ఇప్పుడు స్పష్టంగా కనిపిస్తోంది.లండన్‌లో రోల్స్ రాయిస్ చీఫ్ టెక్నాలజీ ఆఫీసర్ నిక్కి గ్రేడీ స్మిత్‌ను చంద్రబాబు కలిసి ఆంధ్రప్రదేశ్ వనరుల గురించి స్పష్టంగా వివరించారు. ఏరోస్పేస్, అడ్వాన్స్‌డ్ మానుఫ్యాక్చరింగ్, డిఫెన్స్ రంగాల్లో రాష్ట్రం వేగంగా ఎదగగల సామర్థ్యం ఉందని ఆయన స్మిత్ కు వివరించారు. ప్రత్యేకించి, ఓర్వకల్ మిలిటరీ ఎయిర్‌స్ట్రిప్, ఎంఆర్‌ఓ యూనిట్, భోగాపురం విమానాశ్రయం అభివృద్ధి ప్రణాళికలు ఆయన చర్చలో ప్రధానాంశాలుగా నిలిచాయి. 'రోల్స్ రాయిస్ వంటి కంపెనీలు ఆంధ్రప్రదేశ్ కు వస్తే దేశం మొత్తం ఏరోస్పేస్ రంగంలో స్వయం సమృద్ధి దిశగా అడుగేస్తుంది.' ఇది కేవలం ఒక ప్రాజెక్టు కాదు.. మేక్ ఇన్ ఇండియా భావనకు కొత్త ఆంధ్ర వెర్షన్.రోల్స్ రాయిస్‌తోపాటు చంద్రబాబు ఎస్‌ఆర్‌ఏఎం, అండ్ ఎంఆర్‌ఏఎం గ్రూప్ చైర్మన్ శైలేష్ హీరనందాని, షాంకో హెూల్డింగ్స్ లిమిటెడ్ చైర్మన్ సంపత్ కుమార్ మల్లైను కూడా బాబు కలిశారు. ఈ సమావేశాలు సెమీకండక్టర్, అడ్వాన్స్‌డ్ ప్యాకేజింగ్, బ్యాటరీ ఎనర్జీ స్టోరేజ్ వంటి హైటెక్ రంగాల్లో పెట్టుబడులపై దృష్టి సారించాయి. విశాఖపట్నం, తిరుపతి వంటి ప్రాంతాలను గ్లోబల్ కెపాబిలిటీ సెంటర్స్ (%+జజం%) స్థాపనకు వ్యూహాత్మక కేంద్రాలుగా సూచించడం, రాష్ట్రాన్ని టెక్ మ్యాప్‌లో నిలబెట్టే వ్యూహాత్మక అడుగు. చంద్రబాబు ప్రతి విదేశీ పర్యటన వెనుక ఒక స్థిరత్వం, స్పష్టత ఉన్నట్లు తెలుస్తోంది. ప్రతీ సమావేశం వెనుక ఒక వ్యూహం ఉంది. ప్రతీ చర్చ వెనుక ఒక దిశ ఉంది. ఆంధ్రప్రదేశ్ భవిష్యత్ టెక్నాలజీతో అనుసంధానం కావాలనే సంకల్పం ఆయన ప్రతి మాటలో కనిపిస్తోంది.ప్రపంచ పరిశ్రమల దృష్టి ఇప్పుడు భారతదేశంపై ఉంది. కానీ భారతదేశంలో ఏప రాష్ట్రాలు ముందు నిలుస్తాయన్న ప్రశ్నకు సమాధానం ఆంధ్రప్రదేశ్ అనే వినిపిస్తుంది. రోల్స్ రాయిస్ వంటి కంపెనీలను ఆకర్షించడం ద్వారా కేవలం పెట్టుబడులు తెచ్చుకోవడం కాదు.. ఒక నూతన పరిశ్రమ సంస్కృతిని రాష్ట్రానికి తీసుకురావాలి అని. 'ఆర్థిక వృద్ధి అంటే కేవలం ఫ్యాక్టరీలు కాదు.. అది విజన్, ఇన్నోవేషన్, గ్లోబల్ కనెక్టివిటీ.' ఈ పర్యటన అదే దిశగా సాగుతోంది.రోల్స్ రాయిస్ నుంచి మొదలైన ఈ ప్రయాణం, ఆంధ్రప్రదేశ్‌ను భవిష్యత్‌లో భారత ఏరోస్పేస్ హబ్‌గా మార్చే దిశగా ఒక దృఢమైన అడుగుగా నిలుస్తుందని చంద్రబాబు మళ్లీ ఒకసారి చూపించారు. అభివృద్ధి అనే కల ఆయనకు కేవలం నినాదం కాదు.. అది ఆయన రాజకీయ తత్వం.

## 40 వ డివిజన్ లో సమాఖ్య మహిళలకు అవగాహన సదస్సు.





**విజయవాడ పశ్చిమ నవంబర్ 4 :(వార్తా ప్రభ ప్రతినిధి)** ఎమ్మెల్యే సుజనా చౌదరి ఆదేశాలతో పశ్చిమ లోని స్వయం సహాయక సంఘాల మహిళలకు ఆర్థిక, ఆరోగ్యపరమైన అంశాలపై నిర్వహిస్తున్న అవగాహన కార్యక్రమానికి విశేష స్పందన లభిస్తుంది .. భవాని పురం, భవాని ఘాట్ దగ్గర గల సాయి అన్న గార్డెన్స్ లో రెండో రోజు నిర్వహించిన వర్క్ షాప్ లో స్వయం సహాయక సంఘాల మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.. ఈ అవగాహన సదస్సు లో పశ్చిమ ఎమ్మెల్యే కార్యాలయ కార్యదర్శి ప్రత్తిపాటి శ్రీధర్ , ఒమేగా అను మై బేబీ హాస్పిటల్ గైనకాలజిస్ట్ డాక్టర్ మౌనిక , హౌసింగ్ డీ ఈ విజయబాబు,వరుణ్ మోటార్స్ హెచ్ ఆర్ పవన్ కుమార్, పిళ్ళైయార్ ఆయుర్వేద వైద్యశాల డాక్టర్ సత్య ప్రశాంత్, ముఖ్య అతిథులుగా పాల్గొని మహిళలకు ఆరోగ్యపరమైన నైపుణ్యాభివృద్ధి పరమైన అంశాలతో పాటు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందిస్తున్న పథకాలను గురించి తెలియజేశారు.ఎన్డీయే కార్యాలయ సిబ్బంది రియాజ్ సుల్తానా, మోహనలక్ష్మి, సీ ఓ నాగలక్ష్మి, సుజనా మిత్రా సుధారాణి,సుజనా మిత్రా కోఆర్డినేటర్లు కార్యక్రమాన్ని పర్యవేక్షించారు..

## అమూల్యమైనది ఓపిక





జీవితాన ఓపిక
ఉండాలోయ్! తప్పక
అభ్యాసం చేసుకో
తిరుగుండదు నీకిక
ఓపికతో జీవితము
అగునోయ్! నిండుదనము
విజయాల సాధనకు
అత్యంత అవసరము
ఓపిక లేకుంటే
ఓటమి నీవెంటే

ఎరుగుము ఈ సత్యము
కల్గియుండు నిత్యము
ఓపిక కోల్పోతే
కాదు బ్రతుకు సఫలము
మితిలేని అపశృతులు
చవి చూడాలి నేస్తము!

**-గద్వాల సోమన్న,**
గణితోపాధ్యాయుడు సెల్:9966 414580

## శ్రీ చల్లం రాజు వెంకట శేషయ్య దేవాదాయ ధర్మ సత్రం అభివృద్ధి దిశగా అడుగులు



ఎమ్ పి కేశినేని చిన్నికి సేవ కార్యక్రమాలను తెలియపరుస్తున్న చైర్మన్ ముదిగొండ శివ

**విజయవాడ పశ్చిమ నవంబర్ 4 :(వార్తా ప్రభ ప్రతినిధి)**ఎన్టీఆర్ జిల్లా పార్లమెంటు సభ్యులు కేశినేని శివనాద్ చిన్ని ని మర్యాదపూర్వకంగా కలిసిన శ్రీ చల్లమరాజు వెంకట శేషయ్య దేవాదాయ ధర్మం సత్రం చైర్మన్ మరియు సభ్యులు. ఈ సందర్భంగా వారు విజయవాడలో ఎంతో పురాతనమైన 120 సంవత్సరాల ప్రతిష్టాత్మకమైన అతి పెద్ద ట్రస్ట్ గా శ్రీ చల్లమరాజు వెంకట శేషయ్య దేవాదాయ ధర్మ సత్రం గుర్తింపు కలిగి ఉన్నదని ఈ ట్రస్టు వ్యవస్థాపకుల ఆదేశానుసారం ఎంతో మంది పిల్లలకు ఉచితంగా స్కాలర్షిప్లు పేదవారికి కుట్టు మిషన్లు వికలాంగులకు ట్రై సైకిల్స్ అంతేకాక అనేక ధార్మిక చింతన గలిగిన కార్యక్రమాలు నిర్వహించడంలో ఎంతో ప్రాధాన్యత కలిగి ఉన్నదన్నారు.అదే విధంగా రాబోవు రోజుల్లో ఈ ట్రస్ట్ అభివృద్ధికి మరింత కృషి చేసి అభివృద్ధి జరిగేలాగా పనిచేయాలని కేశినేని శివనాద్ చిన్ని వారికి సూచించడం జరిగింది. అదేవిధంగా ఈ ధర్మ సూత్రం అభివృద్ధికి అన్ని రకాలుగా వారు సహకరిస్తానని హామీ ఇవ్వడం జరిగిందని చైర్మన్ ముదిగొండ శివ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సభ్యులు రామిరెడ్డి , చిట్ల నాగబాబు, పుప్పాల సూర్య దుర్గ, అనంతలక్ష్మి, రమేష్ నాయక్, అమరా మల్లేశ్వరి పాల్గొనడం జరిగింది.

## రాష్ట్రంలో మద్యనిషేధం అమలు చేయాలి

సీనియర్ రాజకీయ నాయకులు ఆకుల శ్రీనివాస్ కుమార్ వినతి



**విజయవాడ పశ్చిమ, నవంబర్ 4: (వార్తా ప్రభ ప్రతినిధి)** రాష్ట్రంలో మద్య నిషేధాన్ని అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వానికి సీనియర్ రాజకీయ నాయకులు ఆకుల శ్రీనివాస్ కుమార్ మంగళవారం ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు. మద్యం మహమ్మారి వలన రాష్ట్రంలో అనేక ప్రమాదాలు జరిగి వందలాది మంది ప్రాణాలు కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే నకిలీ మద్యం వల్ల ఆరోగ్యం దెబ్బతిని ప్రతి ఏటా వేలాది మంది ఆసుపత్రుల పాలవుతున్నారని ఆయన వివరించారు . ప్రస్తుతం మన దేశంలో బీహార్, గుజరాత్, మిజోరాం, నాగాలాండ్ రాష్ట్రాల్లో మద్యనిషేధం అమల్లో ఉందని తెలిపారు. తద్వారా ఆయా రాష్ట్రాల్లో ప్రజలు ఆరోగ్యంగా జీవిస్తున్నారని పేర్కొన్నారు. మద్య నిషేధం వలన ఎన్నో ప్రయోజనాలు ఉంటాయని ఆయన చెప్పారు. విద్య, వైద్యం కోసం ప్రభుత్వాలు కృషి చేస్తే అది ప్రజలకి ఎంతో ఉపయోగపడుతుందని ఆకుల శ్రీనివాస్ వివరించారు. మద్య పానం వలన అనేక అనర్థాలు జరుగుతున్నాయని ఆయన పేర్కొన్నారు. ఇటీవల జరుగుతున్న రోడ్డు ప్రమాదాల్లో అనేకం మద్యపానం వలనే జరిగిన విషయాన్ని వివరించారు. మద్యం తాగి వాహనాలు నడపడం వలన తరచు ప్రమాదాలు జరుగుతున్న సంఘటనలు ఉంటున్నాయని ఆకుల శ్రీనివాస్ పేర్కొన్నారు. గతంలో ఎన్టీ రామారావు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు 1994లో మద్య నిషేధాన్ని అమలు చేశారని ఆకుల శ్రీనివాస్ గుర్తు చేశారు. అయితే ఆ తర్వాత వచ్చిన ప్రభుత్వాలు మద్యనిషేధం విషయంలో వెనకడుగు వేయడం వలన నేడు మద్యం ప్రభుత్వానికి పెద్ద ఆదాయ వనరుగా మారిపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. మద్యం అమ్మకాల ద్వారా వచ్చే ఆదాయాన్ని తిరిగి ప్రజలకు వివిధ పథకాల ద్వారా ఇస్తున్నామని చెబుతున్నారని, అయితే మద్యం వల్ల జరిగే అనర్థాలను మాత్రం ప్రభుత్వం గుర్తించకపోవడం విచారకరమని ఆకుల శ్రీనివాస్ పేర్కొన్నారు. ప్రజా సంక్షేమం దృష్టిలో పెట్టుకొని మద్య నిషేధం అమలు కోసం సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ తగిన చర్యలు తీసుకోవాలని ఆకుల శ్రీనివాస్ విజ్ఞప్తి చేశారు.

## తిరుమలలోని దుకాణాల్లో సాంప్రదాయ ఆహారం అందించాలి





**తిరుమల, నవంబర్ 4 (వార్తాప్రభ ప్రతినిధి)** తిరుమలలోని దుకాణాల్లో భక్తులకు సాంప్రదాయ ఆహారాన్ని అందించేలా పటిష్టమైన ప్రణాళికను రూపొందించాలని టీటీడీ అదనపు ఈవో సి.హెచ్ వెంకయ్య చౌదరి సంబంధిత అధికారులను ఆదేశించారు.మంగళవారం ఆయన శ్రీ పద్మావతి అతిథి భవనంలోని సమావేశ మందిరంలో పలు శాఖలతో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తిరుమలలోని దుకాణదారులు భక్తులకు నాణ్యమైన, రుచికరమైన సాంప్రదాయ ఆహారాన్ని అందించేలా స్థిరమైన విధానాన్ని అమలు చేయాలని అన్నారు. అదేవిధంగా తిరుమలలో పచ్చదనాన్ని అభివృద్ధి చేయడంతో పాటు ఔషధ వనాన్ని ఏర్పాటు చేయాలని అటవీ అధికారులను ఆదేశించారు. దాతలతో తిరుమలలోని ఉద్యానవనాలను సుందరీకరించాలని సూచించారు. అనంతరం ఆరోగ్య విభాగం,ఎఫ్ ఎం ఎస్ సేవలు, తిరుమలలోని వివిధ ప్రాంతాల్లో భక్తుల సౌకర్యార్థం ఏర్పాటు చేసిన ఎల్ఈడి బోర్డులు, శ్రీ వారి సేవ, వైద్య, ఐటీ,కళ్యాణ కట్ట విభాగాల పనితీరు, తదితర అంశాలను కూడా సమీక్షించారు. ఈ సమావేశంలో వివిధ విభాగాధిపతులు పాల్గొన్నారు.

## వ్యవస్థలను భ్రష్టు పట్టిస్తున్న నారా లోకేష్

**- కాశీబుగ్గ ఘటనకు చంద్రబాబు, నారాలోకేష్ బాధ్యత వహించాలి - పోలీస్ వ్యవస్థకు స్వేచ్ఛ లేకుండా వేధిస్తున్నారు - పవన్ కళ్యాణ్ కు సమస్యలు కనపడటం లేదా? స్పందించేందుకు అధికారం లేదా? - కాశీబుగ్గ తొక్కిసలాట మృతుల కుటుంబాలను పరామర్శించిన బిసివై పార్టీ అధినేత బోడె రామచంద్రయాదవ్ - క్షతగాత్రులకు, మ్రుతుల కుటుంబాలకు తక్షణ సాయం అందజేసిన రామచంద్రయాదవ్ - ప్రభుత్వ తీరుపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసిన రామచంద్ర యాదవ్**



**కాశిబుగ్గ, నవంబర్ 4 (వార్తాప్రభ ప్రతినిధి)** రాష్ట్రంలోని అన్ని వ్యవస్థలను నారా లోకేష్ భ్రష్టు పట్టిస్తున్నారని బిసివై పార్టీ అధినేత బోడె రామచంద్రయాదవ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. మంగళవారం ఆయన కాశీబుగ్గ తొక్కిసలాట ఘటనలో మృతి చెందిన వారి కుటుంబాలను, క్షతగాత్రులను పరామర్శించారు. మ్రుతులకు నివాళులు అర్పించారు. ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న క్షతగాత్రులను పరామర్శించి ధైర్యం చెప్పారు. మ్రుతుల కుటుంబాలకు, క్షతగాత్రులకు బిసివై పార్టీ తరుపున తక్షణ సాయం అందజేశారు. అనంతరం మీడియాతో మాట్లాడిన ఆయన ప్రభుత్వ వైఖరిపై దుమ్మెత్తి పోశారు. ఈ మధ్య కాలంలో హిందూ పండుగలు అంటే ఏదో ఒక చోట ఏదో ఒక విధంగా ఇలాంటి ఘటనలు జరగడం దురదృష్టకరం అన్నారు. వైకుంఠ ఏకాదశి సందర్భంగా తిరుపతిలో ఆ తరువాత సింహాచలంలో ఇప్పుడు కాశీబుగ్గలో ఇలాంటి ఘటనలు చోటు చేసుకున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఇలాంటి ఘటనలు జరిగినప్పుడు బాధ్యత వహించాల్సిన ప్రభుత్వం... సంఘటన జరిగిన ప్రతిసారి కుంటి సాకులు చెప్పి తప్పించుకునే ప్రయత్నం చేస్తోందన్నారు. అలాగే ఇలాంటి ఘటనలు జరగకుండా తీసుకుంటున్న చర్యలు శూన్యమని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఘటన జరిగినప్పుడు హడావుడి చేసి తరువాత అశ్రద్ధ చేయడం అలవాటుగా మారిపోయిందన్నారు. కాశీబుగ్గ తొక్కసలాట ఘటనపై ప్రభుత్వం నిస్సిగ్గుగా ప్రకటనలు చేస్తోందన్నారు. అది ప్రైవేటు ఆలయం అంటూ తప్పించుకునేందుకు ప్రయత్నిస్తోందన్నారు. నిజంగా ప్రైవేటు ఘటనలతో తమకు సంబంధం లేదని చెబుతున్న ప్రభుత్వం... అదే ప్రైవేటు సంస్థలు, ప్రైవేటు ఫ్యాక్టరీల్లో ఘటనలు జరిగితే తప్పించుకునే ప్రయత్నం చేస్తోందా? అంటూ ప్రశ్నించారు. పెద్ద సంఖ్యలో భక్తులు వస్తారని తెలిసి కూడా ప్రభుత్వం పట్టించుకోలేదని రామచంద్రయాదవ్ మండిపడ్డారు.

**నిఘా వ్యవస్థ నిద్ర పోతోందా?**రాష్ట్రంలో నిఘా వ్యవస్థ నిద్ర పోతోందని రామచంద్రయాదవ్ విమర్శించారు. పోలీస్ వ్యవస్థను ప్రజల కోసం కాకుండా చంద్రబాబు నాయుడు తన సొంత అవసరాల కోసం, పార్టీ కోసం, రాజకీయాల కోసం వాడుకుంటున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. తాను రైతులు, మత్స్యకారులను కలుస్తానని చెబితే తాను ఎక్కడున్నానో తెలుసుకొని ఢిల్లీకి వచ్చి మరీ ఫ్లైట్ లో వచ్చి నోటీసులు ఇచ్చిన పోలీసులు.... కాశీబుగ్గలో పోలీస్ స్టేషన్ కు కూతవేటు దూరంలో ఉన్న ఆలయంలో ఏం జరుగుతుందో తెలుసుకోలేకపోవడం దారుణమన్నారు. దీనికి ప్రభుత్వమే బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో లా అండ్ ఆర్డర్ ను చంద్రబాబు తన గుప్పిట్లో పెట్టుకున్నారన్నారు.

**పేరుకే హెూం మంత్రి... అధికారాలన్నీ నారా లోకేష్ చేతుల్లోనే** అనితమ్మ పేరుకే హెూం మంత్రిగా ఉన్నారని, షాడో హెూం మంత్రిగా నారా లోకేష్ పనిచేస్తున్నారని రామచంద్రయాదవ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో శాంతి భద్రతల సమస్యకు నారా లోకేష్ కారణమన్నారు. నారా లోకేష్ నియంతృత్వ పోకడలతో స్వేచ్ఛగా పనిచేయలేకపోతున్నామని పోలీస్ శాఖలో కొంత మంది నేరుగా తనతోనే చెబుతున్నారన్నారు. చివరకు మంత్రులు, ఎమ్మెల్యేలకు కూడా అధికారాలు లేకుండా మొత్తం నారా లోకేషే నియంత్రిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ ఘటనకు ప్రభుత్వమే బాధ్యత తీసుకోవాలని లేకపోతే తీవ్ర పరిణామాలు ఉంటాయని రామచంద్రయాదవ్ హెచ్చరించారు.

**పవన్ కళ్యాణ్ కు ఈ ఘటనలు కనిపించడం లేదా? స్పందించేందుకు అధికారం లేదా? సమాధానం చెప్పాలి** చంద్రబాబు నాయుడిని అరెస్ట్ చేస్తే 24 గంటల్లో వచ్చి రోడ్డు మీద పడుకున్న పవన్ కళ్యాణ్ ఇలాంటి ఘటనలపై ఎందుకు స్పందించడంలేదో సమాధానం చెప్పాలని రామచంద్రయాదవ్ డిమాండ్ చేశారు. రాష్ట్రంలో జరుగుతున్న ఈ ఘటనలు పవన్ కళ్యాణ్ కు కనపడంలేదా? లేక స్పందించేందుకు అధికారం లేక... ప్రభుత్వంలో ఉత్సవ విగ్రహంగా మారిపోయారా? అనేది ప్రజలకు స్పష్టతనివ్వాలన్నారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూసుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని ఆయన మరోమారు ఉద్ఘాటించారు.

## విజయవాడ ను స్పోర్ట్స్ హబ్ గా మార్చాలి



**విజయవాడ పశ్చిమ నవంబర్ 4 : (వార్తా ప్రభ ప్రతినిధి)** విజయవాడను స్పోర్ట్స్ హబ్ గా మార్చాలని పార్లమెంట్ సభ్యులు కేశినేని శివనాథ్ (చిన్ని) అన్నారు. మంగళవారం ఉదయం విజయవాడ నగరపాలక సంస్థ ప్రధాన కార్యాలయంలో గల కమాండ్ కంట్రోల్ రూమ్ నందు కమిషనర్ ధ్యానచంద్ర, శాప్ చైర్మన్ ఏ. రవి నాయుడు, యం.డి ఎస్ భరణి తో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియం, విద్యాధరపురం స్టేడియం, మాకినేని బసవ పున్నయ్య స్టేడియంలో క్రీడా ప్రాంగణాలని జాతీయ అంతర్జాతీయ స్థాయి ప్రమాణాలతో అభివృద్ధి చేయడానికి తీసుకోవాల్సిన చర్యలపై చర్చించారు.ఈ సందర్భంగా పార్లమెంట్ సభ్యులు కేశినేని శివనాద్ (చిన్ని) మాట్లాడుతూ విజయవాడ క్రీడా ప్రాంగణాలన్నీ జాతీయ అంతర్జాతీయ స్థాయిలో ఉండేటట్లు చర్యలు తీసుకుంటున్నామని, జాతీయ అంతర్జాతీయ స్థాయి క్రీడా పోటీలు ఇక్కడ జరిగితే విజయవాడ ఆర్థికంగా బలపడుతుందని అన్నారు. డిసెంబర్ లో జరగనున్న షటిల్ బాడ్మింటన్ పోటీలకు వీలుగా ఇండోర్ స్టేడియలు పూర్తిస్థాయిలో అందుబాటులోకి తెస్తున్నామని అన్నారు.ఈ సమావేశంలో విజయవాడ నగరపాలక సంస్థ అదనపు కమిషనర్ (ప్రాజెక్ట్) డాక్టర్ డి. చంద్రశేఖర్, చీఫ్ ఇంజనీర్ ఐ/సి పి.సత్యకుమారి, ఎస్టేట్ ఆఫీసర్ ఏ. శ్రీనాథ్, శాప్ అధికారులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు రోడ్డు భద్రత పై అవగాహన

హెల్మెట్, డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనం నడపరాదు...
ఆత్మకూరు మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ రాములు





**చేజర్ల నవంబర్ 04 (వార్తాప్రభ)** మండల కేంద్రంలో ఉన్న ప్రైవేటు పాఠశాల లుంబిని విద్యాలయంలో 8వ 9వ తరగతి 10వ తరగతి విద్యార్థులకు ఆత్మకూరు మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ రాములు విద్యార్థులకు రోడ్డు భద్రత విషయాలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.19 సంవత్సరాల నిండి పైబడిన వారు మాత్రమే ఏ వెహికల్ అయినా తోలెందుకు అర్హులని ముందుగా డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉంటేనే వాహనాలు నడిపేందుకు అనుమతి ఉంటుందని విద్యార్థులకు సూచనలు ఇచ్చారు.ఈ సందర్భంగా విద్యార్థులు తల్లిదండ్రులకు అవగాహన కార్యక్రమం ద్వారా వాహనాలు నడిపేటప్పుడు సెల్ఫోన్ మాట్లాడకూడదని హెల్మెట్ లేకుండా వాహనాలు నడపకూడదని హెల్మెట్ ధరించి మాత్రమే వాహనాలు నడపాలని వారు పేర్కొన్నారు.అలాగే రైతుల కూడా రంగు వీల్స్ పొలాల దగ్గర మాత్రమే వేసుకోవాలని రోడ్డు పై నడపకూడదని తెలిపారు.అలాగే ఉపాధి వెళ్లే కూలీలు ట్రాక్టర్లో వెళ్ళేటప్పుడు చాలా జాగ్రత్తగా పాటించాలని డోర్లు ఓపెన్ చేసి ఉండకూడదని తెలిపారు. అనంతరం లుంబిని విద్యాలయ బస్సులను తనిఖీలు చేసి డ్రైవర్లకు సూచనలు ఇచ్చారు.

## పార్కులను అభివృద్ధి చేసి, ఆహ్లాదకరమైన వాతావరణాన్ని ప్రజలకు అందించండి





**విజయవాడ పశ్చిమ నవంబర్ 4 :(వార్తా ప్రభ ప్రతినిధి)** పార్కులను అభివృద్ధి చేసి, ఆహ్లాదకరమైన వాతావరణాన్ని ప్రజలకు అందించాలని విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర అన్నారు. మంగళవారం ఉదయం తన పర్యటనలో భాగంగా రాఘవయ్య పార్కు, అప్సర థియేటర్ రోడ్డు, కూర్మయ్య వంతెన రోడ్డు, ప్రాంతాలన్నీ పర్యటించి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ రాఘవయ్య పార్కులోని కేబుల్ బ్రిడ్జ్ లో ఉన్న మరమ్మతులు పూర్తి చెయ్యాలని, పార్కు కు వచ్చే ప్రజలకు ఆరోగ్యకరమైన వాతావరణం అందించెందుకు హరిత ని మరింత పెంచాలని, పిల్లలకు ఆట పరికరాలను పార్క్ లో అమర్చాలని అధికారులను ఆదేశించారు. అప్సర థియేటర్ వద్ద గల యూరినల్స్ ను పరిశీలించి, నగరంలో ఉన్న యూరినల్స్ అన్నీ పరిశుభ్రంగా ఉంచాలని అన్నారు. విజయ టాకీస్ వద్ద గల కూర్మయ్య వంతెన ను పరిశీలించి, వంతెన నిర్మించి చాలా సంవత్సరాలు అయి ఉండడంతో వాటిపైన ప్రజల రాకపోకలను నిషేదిస్తూ, హెచ్చరిక బోర్డు ను అమర్చాలని అధికారులను ఆదేశించారు. ఈ పర్యటనలో చీఫ్ సిటీ ప్లానర్ కె. సంజయ్ రత్న కుమార్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ (పార్క్స్) ప్రభాకర్, డిప్యూటీ డైరెక్టర్ హార్టికల్చర్ చంద్రశేఖర్, అసిస్టెంట్ సిటీ ప్లానర్ రాంబాబు, సిబ్బంది పాల్గొన్నారు.

# మత్స్యకారులకు తుఫాను సహాయం పంపిణీ

## నిత్యవసర సరుకులు పంపిణీ చేసిన కొండపల్లి మున్సిపల్ చైర్మన్ చెన్నుబోయిన చిట్టిబాబు



**ఇబ్రహీంపట్నం, నవంబర్ 04(వార్తా ప్రభ ప్రతినిధి):** మొంథా తుఫాన్ కారణంగా జీవనోపాధిని కోల్పోయిన మత్స్యకారులను ఆదుకోవాలని రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న మత్స్యకార కుటుంబాలకు నిత్యావసర సరుకుల పంపిణీ కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం చేపట్టింది. మంగళవారం నాడు ఇబ్రహీంపట్నం ఫెర్రీ లో మత్స్యకారులకు అందించారు కొండపల్లి మున్సిపల్ చైర్మన్ చెన్నుబోయిన చిట్టిబాబు. కొండపల్లి మునిసిపాలిటీ పరిధిలో సుమారు 620 కుటుంబాలకు నిత్యావసర సరుకులు అందించారు.ఈ సందర్భంగా చైర్మన్ చిట్టిబాబు మాట్లాడుతూ మొంథా తుఫాన్ కారణంగా జీవనోపాధిని కోల్పోయిన కృష్ణా నది పరివాహక ప్రాంతంలో ఉన్న మత్స్యకారుల ఇబ్బందులు స్థానిక ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణ ప్రసాద్ ద్వారా ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లామని తెలిపారు. స్పందించిన మత్స్య శాఖ అధికారులు నిత్యావసర సరుకులు అందించారన్నారు. ఈ సందర్భంగా మత్స్యకారులు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్,ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణ ప్రసాద్ లకు కృతజ్ఞతలు తెలిపారు. విపత్తులు రాష్ట్ర ప్రభుత్వం సమర్థవంతంగా ఎదుర్కొని, నష్టపోయిన వారిని ఆదుకుంటుందని తెలిపారు.ఈ కార్యక్రమం లో ఇబ్రహీంపట్నం తాసిల్దార్ వై వెంకటేశ్వర్లు, వైస్ చైర్మన్ చుట్టుకుదురు శ్రీనివాస్,కౌన్సిలర్ చనుమోలు నారాయణ, మత్స్యకారులు రాజు, గోవింద రాజులు, సీతారామయ్య,నడకుదిటి శివ, కొలిక్కిగడ్డ జగన్,మత్స్య శాఖ అధికారులు పాల్గొన్నారు.

# మహిళలు పారిశ్రామికవేత్తలుగా ఎదగాలి

**మారుతున్న ప్రపంచానికి అనుగుణంగా నైపుణ్యాలు పెంపొందించాలి-**
**- వన్ ఫ్యామిలీ - వన్ ఆంత్రప్రెన్యూర్‌ను వేగంగా ముందుకు తీసుకెళ్లాలి**
**- జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ**



**ఇబ్రహీంపట్నం, నవంబర్ 04(వార్తా ప్రభ ప్రతినిధి):** స్వయం సహాయక సంఘాల (ఎస్‌హెచ్‌జీ) మహిళా శక్తి పారిశ్రామికవేత్తలుగా ఎదగాలని.. వన్ ఫ్యామిలీ-వన్ ఆంత్రప్రెన్యూర్‌ను వడివడిగా ముందుకు తీసుకెళ్లాలని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అన్నారు.మంగళవారం కలెక్టర్ లక్ష్మీశ.. ఆర్‌డీవో కావూరి చైతన్యతో కలిసి ఇబ్రహీంపట్నం మండలం, గుంటుపల్లిలో పర్యటించారు. ఆకాంక్షిత మండలమైన ఇబ్రహీంపట్నంలో అన్ని రంగాల్లో సమగ్రాభివృద్ధికి మరిన్ని ప్రణాళికల రూపకల్పన, అమలుపై అధికారులతో మాట్లాడారు. ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ ముఖ్యంగా స్వయం సహాయక సంఘాల మహిళలు తమ కాళ్లపై తాము నిలబడుతూ మరో పదిమందికి ఉపాధి కల్పించే స్థాయికి ఎదిగేలా చేయిపట్టి నడిపించాల్సిన అవసరముందన్నారు. ఓ మంచి ఆలోచనను ఆచరణ సాధ్యంగా, ఆపై పారిశ్రామిక యూనిట్ ఏర్పాటు దిశగా నడిపించేందుకు సహాయసహకారాలు అందించేందుకు ప్రత్యేక కేంద్రం ఏర్పాటుపైనా చర్చించారు. ప్రస్తుతం మార్కెట్లో ఉన్న డిమాండ్‌ను ఒడిసిపట్టి నైపుణ్య శిక్షణ అందించేందుకు కార్యాచరణ రూపొందించాలని ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ అధికారులను ఆదేశించారు.కలెక్టర్ వెంట డీఆర్‌డీఏ పీడీ ఏఎన్వీ నాంచారరావు, ఎంపీడీవో డి.శకుంతల, ఏబీపీ కోఆర్డినేటర్ పి.శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# బూడిద యాష్ పాండ్ వద్ద ఉద్రిక్తత

**- బూడిద లోడింగ్ ను అడ్డుకుని బైఠాయించిన స్థానిక లారీ ఓనర్లు, టీడీపీ నాయకులు**
**- ఇచ్చిన హామీని కాంట్రాక్టు సంస్థ అమలు చేయాలని డిమాండ్**



**ఇబ్రహీంపట్నం, నవంబర్ 04(వార్తా ప్రభ ప్రతినిధి):** స్థానిక ఎన్టీటీపీఎస్ బూడిద యాష్ పాండ్ వద్ద మంగళవారం ఉద్రిక్త వాతావరణం ఏర్పడింది. స్థానిక లారీ ఓనర్ల సమస్యలు పరిష్కరించే వరకు బూడిద లోడింగ్ చేయడానికి వీల్లేదంటూ లారీ ఓనర్లు, డ్రైవర్లతో కలిసి టీడీపీ నాయకులు బైఠాయించారు. యాష్ పాండ్ లోనికి వెళ్లే దారిలో లారీలు అడ్డుగా నిలిపి ఆందోళన చేయడంతో బూడిద లోడింగ్ నిలిచిపోయింది. బూడిదకు టెండర్ నిర్వహించడం వల్ల స్థానిక లారీ ఓనర్లు తీవ్రంగా నష్టపోతున్నారని చెప్పారు. టెండర్ ను రద్దు చేయాలని ఎన్టీటీపీఎస్ ప్రధాన గేటు ఎదుట 38 రోజులు రిలే దీక్షలు చేయగా, ఒక్కొక్క లారీకి నెలకు 15 ట్రిప్పులు ఉచితంగా లోడింగ్ చేసేలా ఇచ్చిన హామీ మేరకు దీక్షలు విరమించినట్లు తెలిపారు. ఇచ్చిన హామీని అమలు చేయకుండా తుంగలో తొక్కుతూ ఒక్కో ట్రిప్పుకు రూ.850 చెల్లించాలని కాంట్రాక్టు సంస్థ ప్రతినిధులు చెప్పడం సరికాదన్నారు. లారీ ఓనర్లను రెండు వర్గాలుగా విభజించిన కాంట్రాక్టర్ వైఖరి పట్ల నిరసన వ్యక్తం చేశారు. స్థానిక లారీ ఓనర్లకు ఉచితంగా బూడిద లోడింగ్ చేయాలని డిమాండ్ చేశారు. అప్పటి వరకు ఆందోళన కొనసాగిస్తామని హెచ్చరించారు. లారీ ఓనర్లు, డ్రైవర్లకు మున్సిపల్ చైర్మన్ చెన్నుబోయిన చిట్టిబాబు, జనసేన పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి అక్కల గాంధీ, వైస్ చైర్మన్ చుట్టుకుదురు శ్రీనివాసరావు, కౌన్సిలర్ చనమోలు నారాయణ తదితరులు మద్దతుగా నిలిచారు.

# బంగారు కుటుంబాలకు జీవనోపాధి కల్పించాలి...

**డోకిపర్రులో అధికారుల్ని ఆదేశించిన జిల్లా కలెక్టర్ బాలాజీ...**
**గుడ్లవల్లేరు మండలాన్ని దత్తత తీసుకున్న మెయిల్ సంస్థ...**





**గుడ్లవల్లేరు:నవంబర్ 4 (వార్తాప్రభ ప్రతినిధి)**గుడ్లవల్లేరు మండలంలోని బంగారు కుటుంబాలకు జీవనోపాధులు కల్పించి పేదరికం నుండి బయట పడేందుకు చేయూతను అందించాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ అధికారులను ఆదేశించారు. మంగళవారం ఉదయం మండలంలోని డోకిపర్రు భూ సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థాన ప్రాంగణంలోని కళ్యాణ మండపంలో డిఆర్‌డిఏ ఆధ్వర్యంలో పి%-%4 కార్యక్రమంపై ఏర్పాటు చేసిన కమ్యూనిటీ రిసోర్స్ పర్సన్‌ల సమీక్షా సమావేశంలో జిల్లా కలెక్టర్ పాల్గొని దిశా నిర్దేశం చేశారు. ఇదే గ్రామానికి చెందిన మేఘా ఇంజినీరింగ్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్స్ లిమిటెడ్(మెయిల్) అధినేత, దేవస్థాన వ్యవస్థాపక ధర్మకర్తలు పురిటిపాటి వెంకట కష్ణారెడ్డి, సుధారెడ్డి గుడ్లవల్లేరు మండలాన్ని దత్తత తీసుకున్నారు. తొలుత జిల్లా కలెక్టర్ గుడ్లవల్లేరు మండలంలోని కమ్యూనిటీ రిసోర్స్ పర్సన్లు, వారికి అప్పగించిన బంగారు కుటుంబాలలో ఎవరు ఎలా ఉన్నారనే దానిపై సమీక్షించారు. ఆయా కుటుంబాలకు ఏమి కావాలి అనే అంశాలపై అభిప్రాయాలను సచివాలయాల వారీగా అడిగి తెలుసుకున్నారు.

**బంగారు కుటుంబాలకు అవసరాలెన్నో...** బంగారు కుటుంబాలలో చాలామంది టైలరింగ్, టిఫిన్ హోటల్లు, ఇస్త్రీ తోపుడు బండ్లు, కూరగాయలు పండ్లు వ్యాపారం, తోపుడు బండి, పచ్చళ్ల వ్యాపారం, కిరాణా దుకాణాలు, కార్పెంటర్, బడ్డీకొట్లు, గొర్రెలు, గేదెల వ్యాపారం, విస్తరాకుల వ్యాపారాలకు ప్రభుత్వం సహాయమందిస్తే తాము జీవనం సాగిస్తామని చెప్పడం జరిగింది. కొంతమందికి దివ్యాంగుల ఊత కర్రలు, చక్రాల కుర్చీలు, ద్విచక్ర వాహనాలు అందించాలని కోరడం జరిగింది. మరి కొంతమంది యువతీ యువకులు ఉపాధి అవకాశాలు కల్పించాలని కోరడం జరిగింది. కొంతమందికి వద్ధాప్య పింఛన్లు, మరి కొంతమందికి వితంతు పింఛన్లు రావాల్సి ఉందని చెప్పడం జరిగింది. సామాజిక సమస్యలైన మురుగునీటి వ్యవస్థ సరిగా లేకపోవడంతో పిల్లలు వ్యాధుల బారిన పడుతున్నారని కొంతమంది చెప్పడం జరిగింది.

**సమస్యా పరిష్కారం వైపు చర్యలు...**ప్రభుత్వ పరంగా పింఛన్లు రావాల్సిన వారికి అందించే ఏర్పాటు చేస్తామని జిల్లా కలెక్టర్ బాలాజీ పేర్కొన్నారు. మురుగునీటి వ్యవస్థను బాగు చేస్తామన్నారు. దివ్యాంగులకు సహకారం అందిస్తామని చెప్పారు.బంగారు కుటుంబాలు కోరిన విధంగా వివిధ రకాల వ్యాపారాలు చేసుకొనుటకు వారికి చేయూతను అందించి జీవనోపాదులు కల్పించేందుకు మెయిల్ సంస్థ ప్రతినిధులు ప్రత్యేక చొరవ చూపి తగిన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో డిఆర్డిఏ పిడి హరిహర నాథ్, గుడివాడ నియోజకవర్గ ప్రత్యేక అధికారి, జిల్లా పశుసంవర్ధక అధికారి చిన్న నరసింహులు, గుడ్లవల్లేరు తహసిల్దారు లోక రాజు, ఎంపీడీవో ఇమ్రాన్, వెలుగు ఏపీఎం పాండురంగ ప్రసాద్, మెయిల్ ప్రాజెక్టు మేనేజర్ శివరామకష్ణ, శిక్షణ అధిపతి జిలాని, ఏపీ మాస్ ట్రైనర్ బలరాం, యువ నిపుణులు మణికంతరావు, వీఆర్వో వేణుగోపాల స్వామి, పలువురు సిఆర్‌పిలు పాల్గొన్నారు.

# దేవాలయాలలో భద్రత పరిశీలించిన అధికారులు



**ఇబ్రహీంపట్నం, నవంబర్ 04(వార్తా ప్రభ ప్రతినిధి):**ఇటీవల శ్రీకాకుళం జిల్లా కాశీ బుగ్గ గుడిలో జరిగిన దుర్ఘటన దృష్ట్యా ప్రభుత్వం సూచన మేరకు ఇబ్రహీంపట్నం మరియు కొండపల్లి ప్రాంతాలలో ఉన్న దేవాలయాలలో భద్రత ఏర్పాట్లు పరిశీలించారు అధికారులు. ఇబ్రహీంపట్నం తాసిల్దార్ వై వెంకటేశ్వర్లు, ఎంపీడీవో శకుంతల, పోలీస్ అధికారులతో కలిసి దేవాలయాలను పరిశీలించారు. గుడి ధర్మకర్తలు మరియు కమిటీ సభ్యులతో భద్రత ఏర్పాట్లను అడిగి తెలుసుకున్నారు. ఉత్సవాలు, హోమాలు భారీ జన సందోహం వచ్చే అవకాశం ఉన్న సమయంలో అధికారులకు సమాచారం ఇవ్వాలని, అధికారుల సూచన మేరకు పూర్తి ఏర్పాటు చేయాలని తెలిపారు. సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని తెలిపారు. కార్తీక మాసం సందర్భంగా ముఖ్యంగా శివాలయాల్లో భక్తుల తాకిడి ఎక్కువగా ఉంటుందని అందుకు అనుగుణంగా ముందస్తు ఏర్పాట్లు చేసుకోవాలని సూచించారు.

# వీరగాధ ప్రశంసా పత్రాలు అందజేత



**ఇబ్రహీంపట్నం, నవంబర్ 04 (వార్తా ప్రభ ప్రతినిధి):** కాచవరం పాఠశాల విద్యార్థులకు కేంద్ర రక్షణ మంత్రిత్వ శాఖ,విద్యా మంత్రిత్వ శాఖ జారీ చేసిన వీరగాధ ప్రశంసా పత్రాలు విద్యార్థినీ విద్యార్థులకు అందజేశారు.వీరగాధ పోటీలలో పాల్గొన్న విద్యార్థులకు కేంద్ర మంత్రిత్వ శాఖ జారీచేసిన ప్రశంసా పత్రాలను, పాఠశాల ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు మహ్మద్ ఇర్ఫాన్ పాషా, సమక్షంలో పేరెంట్ కమిటీ వైస్ చైర్మన్ రాజు మరియు మొలపాడు సిఆర్ఎంటి కె నాగేశ్వరరావు అందజేశారు. ఈ సందర్భంగా ఉర్దూ ఉపాధ్యాయుడు మహమ్మద్ ఇర్ఫాన్ పాషా మాట్లాడుతూ....వీర్ గాథా 5.0 అనేది భారతీయ వీరుల వీరగాథలను విద్యార్థులకు అందించడానికి ఉద్దేశించిన ఒక ప్రాజెక్ట్ అని, ప్రాజెక్ట్ కింద, విద్యార్థులు గ్యాలంట్రీ అవార్డు గ్రహీతల జీవితాలు, ధైర్యం గురించి కవితలు, వ్యాసాలు, చిత్రలేఖనాలు, మల్టీమీడియా ప్రెజెంటేషన్‌లు వంటివి తయారు చేస్తారు. ఇది విద్యార్థులలో దేశభక్తిని పెంపొందించడం మరియు దేశభక్తి, బాధ్యత, పౌర స్పృహ వంటి విలువలను పెంపొందించడం లక్ష్యంగా పెట్టుకుని,దేశభక్తిని పెంపొందించడం మరియు గ్యాలంట్రీ అవార్డు గ్రహీతల సాహసోపేతమైన కథలను విద్యార్థులకు తెలిపారు.

# ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లో విస్తృతంగా తీసుకెళ్లాలి

**పాత్రికేయులకు పిలుపునిచ్చిన ఏలూరు శాసనసభ్యులు బడేటి రాధాకృష్ణయ్య**
**పీఐబి విజయవాడ ఆధ్వర్యంలో ఏలూరులో పాత్రికేయులకు "వార్తాలాప్"**




**ఏలూరు(పి.ఐ.బి.)నవంబర్ 4 (వార్తాప్రభ ప్రతినిధి)**ప్రజల జీవన పురోగతిని మెరుగుపరిచేందుకు ప్రభుత్వాలు అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాల్ని విస్తృతంగా ప్రజల్లోకి తీసుకువెళ్లాలని ఏలూరు శాససభ్యులు బడేటి రాధాకృష్ణయ్య పాత్రికేయులకు పిలుపునిచ్చారు. కేంద్ర సమాచార, ప్రసార మంత్రిత్వశాఖకు చెందిన పత్రికా సమాచార కార్యాలయం (పీఐబీ) – విజయవాడ ఆధ్వర్యంలో ఏలూరులో నిర్వహించిన వార్తాలాప్ కార్యశాలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. "వార్తాలాప్" కార్యక్రమంలో పాల్గొన్న పాత్రికేయుల్ని ఉద్దేశించి ప్రసంగి స్తూ.. ప్రభుత్వ సంక్షేమ పథకాల పై ప్రజల్లో విస్తృత ప్రచారంతో అవగాహన కల్పించాలని, అప్పుడే ప్రజలు వాటిని సద్వినియోగం చేసుకొని పురోగతిని సాధించగలుగుతారని రాధాకృష్ణయ్య అన్నారు. ఇది వికసిత భారత్ లక్ష్యానికి తోడ్పడుతుందని, ఇందుకోసం పాత్రికేయులు కృషి చేయాలని ఎమ్మెల్యే కోరారు. కేంద్ర ప్రభుత్వ పథకాలకు ప్రాచుర్యం కోసం పీఐబీ మరిన్ని కార్యక్రమాలు నిర్వహించాలని కోరారు.భారత ప్రభుత్వం, మీడియా సంస్థలకు మధ్య పీఐబీ నమ్మకమైన వారధిగా నిలుస్తుందని పీఐబీ–విజయవాడ డైరెక్టర్ జీ.సురేష్ కుమార్ అన్నారు. మీడియా సంస్థలు సంచలనాత్మక వార్తలను అందజేయడమే కాకుండా ప్రజోపయోగ, అవగాహనాత్మక కథనాలకు కూడా ప్రాధాన్యం ఇవ్వాలని కోరారు. విశ్వసనీయమైన, వాస్తవాధారిత వార్తల్ని ప్రజలకు చేరువ చేసేందుకు పాత్రికేయులంతా కృషి చేయాలన్నారు. మీడియా ద్వారా పాత్రికేయులు ప్రజా సమస్యల్ని ప్రభుత్వం, అధికారుల దృష్టికి తీసుకొచ్చి, వాటి పరిష్కారానికి ప్రయత్నించాలన్నారు. మీడియా రంగంలో చోటు చేసుకున్న ఆధునిక సమకాలీన



మార్పులు, ప్రస్తుతం ఎదుర్కొంటున్న ఫేక్ న్యూస్ కు సంబంధించిన పరిష్కార మార్గాలపై పాత్రికేయులకు రాష్ట్ర సమాచార మరియు ప్రజా సంబంధాల శాఖలో డిప్యూటేషన్ లో ఉన్న నాగార్జున యూనివర్సిటీ జర్నలిజం ప్రొఫెసర్ అనిత అవగాహన కల్పించారు. ప్రస్తుత సామాజిక మాధ్యమ ప్రపంచంలో మీడియా పాత్ర రోజురోజుకు అనేక మార్పులకు లోనవుతుందన్నారు. విస్తృతంగా ప్రజలకు చేరుతున్న సమాచారంలో వాస్తవాలు నిర్ధరించుకోవడం కష్టంగా మారిందన్నారు. ఈ సమయంలో పాత్రికేయులే విశ్వసనీయమన సమాచారాన్ని అందించే బాధ్యతల్ని చేపట్టాలని, ప్రజలకు వాస్తవ సమాచారాన్ని అందించాలని కోరారు. నామమాత్రపు ప్రీమియంతోనే దేశ పౌరులకు ప్రభుత్వం కల్పిస్తున్న వివిధ రకాల జీవిత బీమాలు, ప్రజల జీవన ప్రమాణాల్ని పెంపొందించేందుకు అందిస్తున్న రుణ పథకాల గురించి యూనియన్ బ్యాంక్ డిస్టిక్ లీడ్ మేనేజర్ డి. నీలాద్రి, పాత్రికేయులకు అవగాహన కల్పించారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పీఎం ముద్ర యోజన, పీఎంఈజీపీ వంటి పథకాలపై అవగాహన, ప్రయోజనాలు, వాటిని ఎలా సద్వినియోగం చేసుకోవాలి అనే అంశాలను వివరించారు. ఈ సమాచారాన్ని ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని కోరారు. రాష్ట్రంలోనే అత్యధిక ఉద్యానవన పంటల సాగులో, పామాయిల్, కోకో, కొబ్బరి దిగుబడిలో ఏలూరు జిల్లా రాష్ట్రంలోనే ప్రథమ స్థానంలో ఉందని జిల్లా ఉద్యాన శాఖ అధికారి సజా నాయక్ తెలిపారు. ఉద్యాన పంటలు సాగు చేసే రైతులకు ప్రభుత్వం అందిస్తున్న రాయితీ పథకాలు, ప్రస్తుతం మార్కెట్లో డిమాండ్ ఉన్న పంటలు, వాటి సాగుతో రైతులకు కలిగే ప్రయోజనాలు, లాభాల్ని పాత్రికేయులే రైతులకు చేరవేయాలన్నారు. ప్రజల ఆరోగ్య రికార్డుల్ని డిజిటల్ పద్ధతిలో భద్రపరిచి, అత్యవసర సమయాల్లో సులువుగా, కచ్చితమైన వైద్య సహాయం అందించేందుకు ప్రవేశపెట్టిన ఆయుష్మాన్ భారత్ హెల్త్ అకౌంట్ గురించి డాక్టర్ భార్గవి, చీఫ్ అసిస్టెంట్ సర్జన్(సిఏఎస్) వివరించారు. ఇందులో నమోదు చేసుకునే ప్రక్రియ, ప్రయోజనాల గురించి, గర్భిణీ స్త్రీలకు, గిరిజన ప్రాంతాల్లోని మహిళలకు వైద్య సదుపాయాల పరంగా అందజేస్తున్న సౌకర్యాలు, సదుపాయాల గురించి వివరించారు. మహిళల భద్రత, సంరక్షణ కొరకు ప్రభుత్వం తీసుకొచ్చిన విధి విధానాలు, వీటిని అనుసరించి ప్రభుత్వ, ప్రైవేటు సంస్థల్లో నెలకొల్పాల్సిన వ్యవస్థలు గురించి పాత్రికేయులకు ఐసీడీసీ నోడల్ ఆఫీసర్ తులసి తెలియజేశారు. జిల్లాలో వర్కింగ్ ఉమెన్స్ కోసం నిర్వహిస్తున్న వసతి గృహాలు, బాలబాలికల కోసం ఏర్పాటు చేసిన సంక్షేమ హాస్టళ్ల గురించి ప్రజలకు తెలియజేయాలని, తద్వారా అవసరమైన వారికి ఉపయోగపడేలా పాత్రికేయులు అవగాహన కల్పించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సీబీసీ సహాయ సంచాలకులు ఆర్, రమేష్ చంద్ర, పీఐబీ అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# బ్లడ్ క్యాన్సర్ తో బాధపడుతున్న బాలుడు

**దాతల సహాయం కోసం ఎదురుచూపులు**



**జగ్గయ్యపేట నవంబర్ 4 (వార్తా ప్రభ)** జగ్గయ్యపేట నియోజకవర్గం వత్సవాయి మండలం సింగారం గ్రామానికి చెందిన ఆర్టీసీ కండక్టర్ బి పరమేశ్వరరావు కుమారుడు బి దీపక్(6) బ్లడ్ క్యాన్సర్ మహమ్మారి షోకి ప్రాణాలతో పోరాడుతూ దాతల సహాయం కోసం ఎదురు చూస్తున్నాడు. బాలుడు తండ్రి వార్తాప్రభ ప్రతినిధితో ఫోన్లో ఏడుస్తూ మాట్లాడుతూ లేక లేక 12 సంవత్సరాలకు మొదటి సంతానంగా కుమారుడు జన్మించాడని. అలా పుట్టిన కుమారుడికి 2022లో బ్లడ్ క్యాన్సర్ సోకడంతో ఈఎస్ఐ, ఆర్టీసీ డిపార్మెంట్ లోన్,మరియు ప్రభుత్వ సహాయంతో ట్రీట్మెంట్ చేయించామని. బ్లడ్ క్యాన్సర్ తగ్గుముఖం పట్టి కోలుకునే లోపు మరల క్యాన్సర్ మహమ్మారి బాలుడిని సోకిందని. ప్రస్తుతం తాడేపల్లిగూడెం మణిపాల్ హాస్పిటల్ లో ట్రీట్మెంట్ చేస్తున్నామని. గతంలో చేసిన ట్రీట్మెంట్ కే తాము ఆర్థికంగా చితికిపోయామని. మరలా ఇప్పుడు బాలుడికి కీమోతెరపి తర్వాత బోన్ మ్యారో సర్జరీ చేయాల్సి ఉంటుందని . ఇందుకు సుమారుగా 20 నుంచి 25 లక్షలు ఖర్చు అవుతుందని ఇప్పుడు తామున్న పరిస్థితుల్లో అంత ఖర్చు పెట్టుకోలేమని ప్రభుత్వం, నాయకులు, అధికారులు, దాతలు, స్పందించి తమ కుమారుని బతికించాడానికి అవసరమైన సహాయం అందించాలని కోరుతున్నారు. ఆర్థికంగా సహాయం చేసే దాతలు ఎవరైనా బాలుడి తండ్రి ఫోన్ పే నెంబర్ 7382902806 కి సహాయం చేయాలని కోరుతున్నారు.

## ధాన్యం కొనుగోలుకు రెడ్డిగూడెం పీఏసీఎస్ సిద్ధం -అధ్యక్షులు సుబ్బారెడ్డి




**రెడ్డిగూడెం నవంబర్ 4 (వార్తాప్రభ ప్రతినిధి):** రైతుల సంక్షేమమే ప్రధాన లక్ష్యంగా కూటమి ప్రభుత్వం ధాన్యం కొనుగోలుకు అన్ని విధాల ఏర్పాట్లు పూర్తి చేసింది. మైలవరం శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణ ప్రసాద్ సహకారంతో, రెడ్డిగూడెం పీఏసీఎస్ అధ్యక్షులు ఉయ్యూరు సుబ్బారెడ్డి ఆధ్వర్యంలో మండలంలోని ప్రధాన కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం కొనుగోలు కార్యక్రమం ప్రారంభమైంది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూప్రభుత్వం పూర్తిగా రైతు పక్షంగా పనిచేస్తోంది అని రెడ్డిగూడెం, నాగులూరు, రంగాపురం కేంద్రాల్లో ధాన్యం కొనుగోలు ఏర్పాట్లు పూర్తయ్యాయి అని అన్నారు. ధాన్యం మొత్తం కొనుగోలు చేస్తాం," అని సుబ్బారెడ్డి స్పష్టం చేశారు.ధాన్యం రకాల వారీగా ప్రభుత్వం నిర్ణయించిన మద్దతు ధరలు ఈ విధంగా ఉన్నాయి అని ఆయన వివరించారు.
ఏ గ్రేడ్ ధాన్యం క్వింటాల్‌కు ?2,389 ,సాధారణ రకం ధాన్యం – క్వింటాల్‌కు 2,369 "రైతులు తమ ధాన్యాన్ని సమీప కేంద్రాల్లో విక్రయించి ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలి. కొనుగోలు ప్రక్రియ పారదర్శకంగా, వేగంగా జరిగేలా పిఏసిఎస్ సిబ్బంది కృషి చేస్తున్నారు. రైతులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా కూటమి ప్రభుత్వం అన్ని చర్యలు చేపట్టింది" అని ఆయన పేర్కొన్నారు.

## చెకిముఖి లో జిల్లా స్థాయికి ఎంపికైన లుంబిని



**చేజర్ల నవంబర్ 04 (వార్తాప్రభ)** మండల లెవల్ లో నిర్వహించిన చెకిముఖి టాలెంట్ పరీక్షా నందు మంగళ వారం అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల నుండి విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు .అందులో ప్రథమ స్థానంలో చేజర్ల మండలంలో ఉన్నలుంబిని విద్యాలయం విద్యార్థులు జిల్లా స్థాయికి ఎంపిక అవ్వడం జరిగింది .ఈ సందర్భంగా లుంబిని విద్యాలయం యాజమాన్యం మాట్లాడుతూ మా విద్యార్థులు యు.హేమతేజ, యన్. వందన, షేక్. అలీ అజహర్ జిల్లా స్థాయికి ఎంపికైనందుకు గాను పాఠశాల యాజమాన్యం మరియు ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేస్తున్నామని తెలిపారు.లుంబిని విద్యాలయం విద్యార్థులు చెకిముఖి టాలెంట్ పరీక్షా నందు జిల్లా స్థాయికి ఎంపిక అవ్వడంతో బవిష్యత్ లో మరిన్ని ఉన్నత ర్యాంకులు సాధించాలని విద్యార్థుల తల్లి దండ్రులు నుండి అటు మండల ప్రజల నుండి ప్రశంశలు అందుకుంటున్నారు .

# మంత్రి అజారుద్దీన్‌కు శాఖలు కేటాయింపు - ఉత్తర్వులు జారీ చేసిన ప్రభుత్వం

- మైనార్టీ సంక్షేమం, పబ్లిక్ ఎంటర్‌ప్రైజెస్ శాఖలు కేటాయింపు
- ఇప్పటి వరకు మంత్రి అడ్లూరి వద్ద ఉన్న మైనారిటీ శాఖ




హైదరాబాద్ ,నవంబర్ 4 (వార్తాప్రభ ప్రతినిధి) ఇటీవల రాష్ట్ర మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన మహ్మద్ అజారుద్దీన్‌కు తెలంగాణ ప్రభుత్వం శాఖలు కేటాయించింది. పబ్లిక్ ఎంటర్‌ప్రైజెస్, మైనార్టీల సంక్షేమం శాఖలను కేటాయిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. మైనార్టీ శాఖ ఇప్పటి వరకు మంత్రి అడ్లూరి లక్ష్మణ్? ఉంది. ఇప్పుడు ఆ శాఖను అజారుద్దీన్‌కు కేటాయించారు. మంత్రిగా అజారుద్దీన్ గత నెల 31న ప్రమాణ స్వీకారం చేశారు. రాజ్‌భవన్‌లోని దర్బార్ హాల్‌లో జరిగిన కార్యక్రమంలో గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ ఆయనతో ప్రమాణస్వీకారం చేయించిన సంగతి తెలిసిందే. అయితే చట్టసభల్లో సభ్యుడు కాకుండా నేరుగా మంత్రి పదవి చేపడితే 6 నెలలలోపు శాసనసభ గానీ శాసన మండలి నుంచి సభ్యత్వం పొందాలి. అలా జరగకపోతే మంత్రి పదవి రద్దవుతుంది. తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ముస్లిం మైనార్టీ వర్గాలకు అవకాశం ఇవ్వాలని ఆ పార్టీ నాయకత్వం భావించింది. అయితే అసెంబ్లీ ఎన్నికల్లో ముస్లిం మైనార్టీ వర్గానికి చెందిన వారు ఒక్కరూ విజయం సాధించకపోవడంతో ఆ సామాజిక వర్గానికి పదవి ఇచ్చే అవకాశం లేకుండా పోయింది. గతంలో జూబ్లీహిల్స్ నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యేగా పోటీ చేసి ఓడిపోయిన మహ్మద్? అజారుద్దీన్‌కు తిరిగి అక్కడ జరిగే ఉప ఎన్నికలో పోటీ చేసే అవకాశం వచ్చింది.

# వరుస ప్రమాదాలతోనైనా ప్రభుత్వం కళ్లు తెరవాలి

**సిపిఐ జిల్లా కార్యదర్శి ఉమా మహేష్.**



**కుత్బుల్లాపూర్, నవంబర్ 4, (వార్తాప్రభ) :** రంగారెడ్డి జిల్లా చేవెళ్ల పరిధిలోని మీర్జాగూడ గేటు వద్ద నిన్న జరిగిన బస్సు ప్రమాదంలో మృతి చెందిన వారికి నేడు సిపిఐ కుత్బుల్లాపూర్ మండల సమితి తరపున గాంధీనగర్ ఏఐటీయూసీ కార్యాలయం వద్ద నివాళులు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కొద్ది రోజుల్లోనే బస్సు ప్రమాదాలు జరగడం అందులో మృతుల సంఖ్య ఎక్కువగా ఉండడం సమాజాన్ని కలిచి వేస్తుందని, ప్రమాదం జరిగిన సమయంలో అధికారులు హడావుడి చేయడమే గాని ఆ తర్వాత రెగ్యులర్ చెకప్ లు లేకపోవడం వల్ల ఇలాంటి ప్రమాదాలు తరచుగా జరుగుతున్నాయని ఇది ముమ్మాటికి అధికారుల నిర్లక్ష్యం వల్లనే జరిగిన సంఘటనగా కనిపిస్తుందని అన్నారు. ఒకవేళ అక్కడ భారీ గుంత లేకుండా ఉండి ఉంటే ఇలాంటి సంఘటన జరగకపోయేదని కావున ప్రభుత్వం ఎక్స్గ్రేషియా ల పేరుతో డబ్బులు ఇచ్చి చేతులు దులుపు కోకుండా రోడ్డు ప్రమాదాలకు కారణమైనటువంటి అధికారులను సస్పెండ్ చేసి రవాణా శాఖ అధికారులు నిత్యం చెకప్ లు చేసుకుంటూ ఉంటే భవిష్యత్తులో ఇలాంటి ప్రమాదాలు జరగవు అని అన్నారు. ఈ ప్రమాదంలో ఒకే కుటుంబానికి చెందిన వాళ్లు చనిపోవడం, అనేకమంది తమ కుటుంబ సభ్యులను కోల్పోవడం వారి ఆవేదనలు, ఆక్రందనలు తీర్చలేమని కావున ప్రభుత్వం ఇప్పటికైనా కండ్లు తెరిచి అధికారులతో సక్రమంగా పని చేయించాలని డిమాండ్ చేశారు. బాధిత కుటుంబాలకు సిపిఐ తరపున సంతాపాన్ని తెలియజేస్తూ మృతి చెందిన వారికి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి కే స్వామి, సహాయ కార్యదర్శి హరినాథ్ రావు, ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి శ్రీనివాస్, సిపిఐ నాయకులు హరీష్ రెడ్డి, మల్లారెడ్డి, గౌస్, ఎల్లయ్య, వెంకటేష్, జంబు, నారాయణ తదితరులు పాల్గొన్నారు.

# సీఎం ప్రజావాణిలో 238 దరఖాస్తులు

**దరఖాస్తులు స్వీకరించిన చిన్నారెడ్డి**




హైదరాబాద్, నవంబర్ 4 (వార్తాప్రభ ప్రతినిధి)మహాత్మా జ్యోతిబా పూలే ప్రజాభవన్ లో మంగళవారం నిర్వహించిన సీఎం ప్రజావాణి కార్యక్రమంలో మొత్తం 238 దరఖాస్తులు అందాయి.పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖకు సంబంధించి 51, రెవెన్యూ శాఖకు సంబంధించి 46, మున్సిపల్ శాఖకు 23, ఇందిరమ్మ ఇండ్ల కోసం 67, ప్రవాసి ప్రజావాణికి 02 దరఖాస్తులు వచ్చాయి. ఇతర శాఖలకు సంబంధించి 49 దరఖాస్తులు అందినట్లు అధికారులు తెలిపారుసీఎం ప్రజావాణి ఇంచార్జ్, రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ చైర్మన్ డాక్టర్ జీ. చిన్నారెడ్డి దరఖాస్తులు స్వీకరించి ప్రజల సమస్యలు విని సంబంధిత అధికారులతో ఫోన్ లో మాట్లాడి పలు సమస్యలను పరిష్కరించారు

# యన్ ఏస్ ఏస్ జయంతిని జరుపుకుంటున్న టీ యన్ ఏస్ ఏస్..





**కాప్రా సర్కిల్, నవంబర్ 04:(వార్తా ప్రభ)** మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా, కాప్రా సర్కిల్లోని సైనిక్ పురి స్పోర్ట్స్ ఆడిటోరియంలో తెలంగాణ నాయర్ సేవా సొసైటీ 2025 నవంబర్ 2 ఆదివారం ఉదయం 10 గంటల నుండి నాయర్ సర్వీస్ సొసైటీ వ్యవస్థాపక దినోత్సవాన్ని సంతోషంగా జరుపుకోవడం జరిగిందని తెలియజేశారు. ప్రఖ్యాత ఆచార్య భరత కేసరి మన్నత్ పద్మనాభన్ 1914 అక్టోబర్ 31న నాయర్ సర్వీస్ సొసైటీని స్థాపించారు. హైదరాబాద్‌లో, తెలంగాణ నాయర్ సేవా సొసైటీ మన్నం స్మారక ఉపన్యాసం మరియు సభ్యులు మరియు పిల్లల సాంస్కృతిక కార్యక్రమాలతో జయంతిని ఘనంగా నిర్వహించడం జరిగిందని అధ్యక్షులు కన్నట్ సురేంద్రన్ మరియు ప్రధాన కార్యదర్శి ఎం కె. శశికుమార్ తెలిపిన విధంగా టి ఎన్ ఎస్ ఎస్ యొక్క 25 అనుబంధ కార యోగాల సభ్యులు ఈ కార్యక్రమాల్లో పాల్గొంటారు. పునరుత్పాదక రచయిత, రచయిత మరియు సామాజిక కార్యకర్త మెథాల గోపాలన్ ముఖ్య అతిథిగా ఉండటానికి అంగీకరించారని తెలియజేయడం సంతోషకరంగా ఉందన్నారు. కార్యక్రమంలో పలువురు ప్రముఖులు, నాయర్ కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# కాప్రా డిప్యూటీ తహసిల్దార్ కి వినతి పత్రం అందజేసిన జవహర్ నగర్ బీసీల ఐక్యవేదిక.




**జవహర్ నగర్, నవంబర్,04:(వార్తా ప్రభ)** జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని.బీసీల రిజర్వేషన్ సాధన సమితి పిలుపుమేరకు బీసీల ఐక్యవేదిక ఆధ్వర్యంలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కేటాయించాలని కాప్రా తాహసిల్దార్ మెమోరాండం ఇవ్వడం జరిగింది. అనంతరం జవహర్ నగర్ బీసీ కన్వీనర్లు మాట్లాడుతూ కేంద్రం వెంటనే బీసీ బిల్లును 9 వ షెడ్యూల్లో చేర్చాలని చేర్చడానికి రాష్ట్ర ప్రభుత్వం అఖిల పక్షాన్ని ఢిల్లీకి తీసుకువెళ్లికేంద్రం పై ఒత్తిడి తీసుకురావాలని, రాబోయే శీతకాల శీతాకాల సమావేశాల్లో ఈ బిల్లును కేంద్ర ప్రభుత్వం అమలు చేయాలని అన్నారు. ఈకార్యక్రమంలో జవహర్ నగర్ బీసీల ఐక్యవేదిక కన్వీనర్ మరోజు సోమచారి, వజ్రోజు వెంకటాచారి, పాక దేవేందర్ గంగపుత్ర, రేగోటి సురేష్ పద్మశాలి, కేకే చారి, యకాచారి, శనిగరం నరసింహ రజక, ఈ కార్యక్రమానికి బీసీ రిజర్వేషన్ సాధన సమితి, నాయకులు, బండ కింది ప్రసాద్ గౌడ్, బోయిన్పల్లి నరసింహ, నరేష్ గౌడ్, బత్తిని అశోక్, మరియు తదితరులు పాల్గొని ఈ యొక్క కార్యక్రమానికి మద్దతు తెలుపడం జరిగింది.

# నూతన గృహ ప్రవేశ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే కార్యాలయ కార్యదర్శి ప్రత్తిపాటి శ్రీధర్



**విజయవాడ పశ్చిమ నవంబర్ 4 :(వార్తా ప్రభ ప్రతినిధి)**జనసేన పార్టీ 53 వ డివిజన్ కార్పొరేటర్ మహాదేవు అప్పాజీరావు నూతన గృహప్రవేశ కార్యక్రమం భవానిపురం, లక్ష్మీ నగర్ లో మంగళ వారం ఘనంగా నిర్వహించారు. ఈ గృహప్రవేశ కార్యక్రమంలో పశ్చిమ ఎమ్మెల్యే కార్యాలయ కార్యదర్శి ప్రత్తిపాటి శ్రీధర్ పాల్గొని కార్పొరేటర్ మహాదేవు అప్పాజీరావు కు శుభాకాంక్షలు తెలిపారు. ఈ వేడుకలో కార్పొరేటర్లు మరుపిళ్ళ రాజేష్, అత్తలూరి ఆదిలక్ష్మి పెద్దబాబు, గుడివాడ నరేంద్ర రాఘవ, మైలవరపు రత్నకుమారి దుర్గారావు, కూటమి నేతలు మైలవరపు కృష్ణ, టీడీపీ, బీజేపీ,జనసేన శ్రేణులు పాల్గొన్నారు.

# శ్రీలంక అంతర్జాతీయ క్రీడా సదస్సుకు డాక్టర్ బి.లక్ష్మయ్య



**హైదరాబాద్ :నవంబర్ 4 (వార్తాప్రభ ప్రతినిధి)** శ్రీలంక రాజధాని కొలంబియాలో జరిగే అంతర్జాతీయ క్రీడా సదస్సుకు కాచిగూడ జూనియర్ కాలేజ్ ఫిజికల్ డైరెక్టర్ డాక్టర్ బి.లక్ష్మయ్య పాల్గొంటున్నారు.ఈ సదస్సు ఈనెల 6 ,7 వతేదీల్లో కొలంబియాలో జరుగుతుంది. క్రీడల అభివృద్ధిలో మీడియా పాత్ర అనే అంశంపై ఆయన పరిశోధన పత్రాలను సమర్పించనున్నారు. ఆయన ప్రస్తుతం తెలంగాణ రాష్ట్ర జూనియర్ కాలేజ్ ఫిజికల్ డైరెక్టర్ గా, ఫిజికల్ డైరెక్టర్స్ అసోసియేషన్ అధ్యక్షులుగా వ్యవహరిస్తు న్నారు. అంతర్జాతీయ సదస్సులో పాల్గొంటున్న సందర్భంగా మంగళవారం డాక్టర్ బి. లక్ష్మయ్య ను రాష్ట్ర జూనియర్ కాలేజ్ ఫిజికల్ డైరెక్టర్స్ అసోసియేషన్ గౌరవాధ్యక్షులు డాక్టర్ ఎస్. సోమేశ్వరరావు, రాష్ట్ర డిగ్రీ కాలేజ్ ఫిజికల్ డైరెక్టర్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఎ. బాలరాజ్, జూనియర్ కాలేజ్ ఫిజికల్ డైరెక్టర్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఎం.పర్వతాల గౌడ్. తెలంగాణ ఒలంపిక్ అసోసియేషన్ డెవలప్మెంట్ కమిటీ కన్వీనర్ ఇంటర్నేషనల్ థైకాండో కన్వీనర్ జె.బాబూలాల్, రాష్ట్ర ఎయిడెడ్ కాలేజ్ స్టాఫ్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి కృష్ణారావు సన్మానించారు.

# హిందూ మనోభావలని దెబ్బ తీసే విదంగా ప్రవర్తించిన ఓర్చిడ్స్ స్కూల్ యాజమాన్యం



**జవహర్ నగర్, నవంబర్, 04:(వార్తా ప్రభ)**జవహర్ నగర్ మునిసిపాల్ కార్పొరేషన్ పరిధిలోని ఓర్చిడ్స్ ప్రైవేట్ పాఠశాల యాజమాన్యం ఒక్క 7 వ చదువుతున్న విద్యార్థి అయ్యప్ప మాల వేసుకొని పాఠశాలకు వస్తే ఆ మాలదారుని పై దురుసుగా ప్రవర్తించి స్కూల్ నుండి వెళ్లిపోమని బెదిరించడం జరిగింది విషయం తెలుసుకున్న స్థానిక విశ్వహిందూ పరిషత్, బిజెపి, మరియు హిందూ సంఘము నాయకులు స్కూల్ వద్దకు చేరుకొని ప్రిన్సిపాల్ గారిని ప్రశ్నించడాం జరిగింది హిందూ సంఘము నాయకులు కొన్ని ఓర్చిడ్స్ లాంటి ప్రైవేట్ పాఠశాలలు కేవలం హిందూ పూజలకు,పండుగలకు, యాజమాన్యం యొక్క హిందూ అయి ఉండి కూడా హిందువులపై వ్యతిరేక వివక్ష ను చూపిస్తున్నారు అన్ని వారి పై మండిపడ్డారు.ఈ లాంటి విధానాలను ఏ ఒక్క పాఠశాల తీస్కున వారికి తగిన గుణపాఠం మేము నేర్పిస్తామని హెచ్చరిస్తునం .ఇట్టి వైఖరిని త్రివంగా ఖండిస్తూ వాగ్వాదా నిరసన తెలియచడం జరిగింది.ఈ కార్యక్రమంలో విహెచ్ పి, బిజెపి, మరియు హిందు సంఘాల నాయకులు పాల్గొన్నారు

# విద్యార్థులపై చిన్నచూపు మానుకోండి: సాయిబాబా ఆగ్రహం





**ఎల్బీనగర్/వార్తప్రభ (నవంబర్ 4):**విద్యార్థులకు ఓటు హక్కు లేదని ప్రభుత్వం చిన్న చూపు చూస్తోందని తెలుగు రాష్ట్రాల యువత అధ్యక్షులు,దక్షిణ మధ్య రైల్వే సభ్యులు కాలపురెడ్డి సాయిబాబా మండిపడ్డారు. రాష్ట్ర ప్రభుత్వం సగమైనా ఫీజు బకాయిలను తక్షణమే చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని ప్రైవేట్ కాలేజీలు బంద్‌ను విరమించుకోవాలని కోరారు. ఫీజులు అందక విద్యార్థులు సర్టిఫికెట్లు, ఉద్యోగాలు, విదేశీ అవకాశాలు కోల్పోతుండగా, కాలేజీలు కూడా అద్దె, జీతాల సమస్యలతో ఇబ్బందులు పడుతున్నాయని సాయిబాబా ఆవేదన వ్యక్తం చేశారు.

# నూజివీడు ఇన్చార్జి సబ్ రిజిస్ట్రార్ గా నడింపల్లి ఫణి సీతారామరాజు....



**నూజివీడు, నవంబర్ 4 (వార్తాప్రభ ప్రతినిధి)**నూజివీడు ఇన్చార్జి సబ్ రిజిస్ట్రార్ గా నడింపల్లి ఫణి సీతారామరాజు మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటి వరకు ఇక్కడ పనిచేసిన రెగ్యులర్ సబ్ రిజిస్ట్రార్ రాఘవరావు జులై నెలలో ఉద్యోగ విరమణ చేశారు. అప్పటి నుండిఈ స్థానం ఖాళీగా ఉండడంతో ఇప్పటివరకు నూజివీడు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్ గా ఉన్న అరుణ్ కుమార్ ఇన్చార్జి సబ్ రిజిస్ట్రార్ కొనసాగారు. పాలకొల్లులో ఇన్చార్జి సబ్ రిజిస్ట్రార్ గా పనిచేసిన నడింపల్లి ఫణి సీతారామరాజును ప్రభుత్వం నూజివీడు ఇన్చార్జి సబ్ రిజిస్ట్రార్ గా నియమించింది. కార్యాలయానికి వచ్చే ప్రజలకు నాణ్యమైన సేవలు అందిస్తానని. నాన్ జ్యుడిషియల్ స్టాంపు కొరత లేకుండా అందుబాటులో ఉంచడమే ప్రధాన లక్ష్యమని వారు చెప్పారు.

# నిర్దిష్టమైన లక్ష్యం, ప్రణాళిక, స్ఫూర్తివంతమైన ఆలోచనలతో దేన్నైనా సాధించగలం

**ఆర్మీ మేజర్ కందుకూరి భరత్ వంశీ**

**జగిత్యాల రూరల్, నవంబర్ 4 (వార్తాప్రభ ప్రతినిధి):**చదువుతోపాటు నిర్దిష్టమైన లక్ష్యం, ప్రణాళిక, స్ఫూర్తివంతమైన ఆలోచనలు ఉన్నప్పుడు దేన్నైనా సాధించగలమని, అదే ఆత్మవిశ్వాసంతో ముందుకు వెళ్లాలని ఆర్మీ మేజర్ కందుకూరి భరత్ వంశీ అన్నారు. మంగళవారం జగిత్యాల మండలం లక్ష్మీపూర్ గ్రామంలోని మహాత్మ జ్యోతిబాపూలే బాలికల విద్యాలయం ఆవరణలో ఏర్పాటు చేసిన వ్యక్తిత్వ వికాస కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు.విద్యాలయం ప్రిన్సిపల్ దుర్సెటి మంగ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఆర్మీ మేజర్ కందుకూరి భరత్ వంశీ తో పాటు ఆయన తండ్రి, మండల పంచాయతీ అధికారి కందుకూరి రవిబాబు, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా కమిటీ సభ్యులు సిరిసిల్ల శ్రీనివాస్ మరియు అధ్యాపక బృందం పాల్గొన్నారు.

# సమాజంలో మృగ్యమైపోతున్న మానవత్వం

**(సి.హెచ్.ప్రతాప్)**

మనిషి విలువలు, కుటుంబ సంబంధాలుఇవి మన సంస్కృతికి పునాది. ప్రేమ, గౌరవం, పరస్పర నమ్మకం, అర్థం చేసుకోవడంఇవి కుటుంబానికి ప్రాణం. కానీ ఈ రోజుల్లో మన సమాజం ఒక విచిత్రమైన మార్పు దిశగా కదులుతున్నట్లు కనిపిస్తోంది. మనుషుల మధ్య మనసు తగ్గిపోవడం, కోపం, అహంకారం, స్వార్థం, ఆధిపత్య భావం పెరగడం ఇవన్నీ కుటుంబాన్ని కలుపుకొనే బంధాలను చీల్చేస్తున్నాయి. తండ్రి, తల్లి, పిల్లలు, సోదరులుఎవరైనా తమ భావాల కోసం మరొకరి జీవితాన్ని బలిచేయడానికి వెనకాడని పరిస్థితి ఎదురవుతోంది. ఇది కేవలం వ్యక్తిగత సమస్య కాదుబీ ఇది మన సామాజిక నిర్మాణం మీద పడుతున్న గంభీరమైన నీడ.ఇటీవల సంగారెడ్డి జిల్లాలో జరిగింది ఈ దారుణం. పత్రికలు, డిజిటల్ మీడియాలో వచ్చిన వివరాల ప్రకారంయసంగారెడ్డి జిల్లా ఝరాసంగం మండలం కక్కర్‌వాడలో ఓ తండ్రి, కూతురి ప్రేమ వివాహం నచ్చలేదని, ఆగ్రహంతో అల్లుడి ఇంటికే నిప్పు పెట్టాడు. గ్రామానికి చెందిన బోయిని నగేష్, అదే గ్రామానికి చెందిన గొల్ల విఠల్ కూతురిని ప్రేమతో వివాహం చేసుకున్నాడు. కుటుంబ పెద్దయన విఠల్ ఈ వివాహాన్ని అంగీకరించక, తన కొడుకు పాండుతో కలిసి నగేష్ తండ్రిపై దాడి చేసి, ఆ తర్వాత అల్లుడి ఇంటికి నిప్పు పెట్టాడు. స్థానికులు అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందించడంతో పెద్ద ప్రమాదం తప్పింది. వీడియోలు ప్రస్తుతం నెట్టింట వైరల్ అవుతున్నాయి. ప్రాణనష్టం జరగకపోవడం అదృష్టం. కానీ ఈ సంఘటన మనం ఏ దిశలోకి వెళ్తున్నామనే ప్రశ్నను బలంగా ఎదురుగా నిలిపింది.పిల్లల నిర్ణయాలు తల్లిదండ్రుల ఆశలు దాటితే కోపం రావచ్చు. అది సహజమే. కానీ కోపం మనసును మింగిపోతే, ప్రేమ ఉన్న సంబంధమే విధ్వంసం వైపు నడుస్తుంది. కుటుంబం అనేది బలవంతపు నియంత్రణ కాదు. అది అర్థం చేసుకోవడం, మాట్లాడుకోవడం, అంగీకరించడం, ఒప్పందం చేసుకోవడం. పిల్లల ప్రేమ, వివాహం, ఆశయాలుఇవన్నీ తల్లిదండ్రుల ప్రేమకు వ్యతిరేకం కావు. కానీ మనం ఇంకా పాత భావాల్లో బతుకుతున్నాం: "నా మాటే నిజం", "నా నిర్ణయమే సరైనది", "మన గౌరవమే ముఖ్యమైనది". ఈ గౌరవం అనే మాటలోనే ఎన్నో అవగాహనలేని అహంకారాలు దాగి ఉంటాయి.ఇక్కడ ప్రశ్న ఏమిటంటేమనసు ఎక్కడ పోయింది? ఓ కూతురి జీవితాన్ని అంగీకరించలేమా? ఓ అల్లుడి ఇంటిని నిప్పు పెట్టడం ద్వారా ఏం సాధించాం? అది ప్రేమా? అది తండ్రి బాధా? లేక సమాజం చూసేలా కాపాడే ప్రయత్నమా? ప్రేమను అంగీకరించడం కష్టం అయితే, ద్వేషంతో జీవితం కాల్చేయడం ఎలా సులభమైందో మనం ప్రశ్నించాలి.మన సమాజం ఆవేశానికి లోనవుతోంది. ఒక క్షణ కోపం, ఒక క్షణ అహంకారం, ఒక క్షణ మాట తప్పుఇవి జీవితాలను శాశ్వతంగా మార్చేస్తున్నాయి. మనం పిల్లలకు విలువలు నేర్పుతున్నామా? లేక మనం వారికీ బోధిస్తున్నది అహంకారమా, హింసామా, "నా మాట వినలేదంటే శిక్ష" అనే భావనా? కుటుంబం అంటే మనసు. ఆ మనసు పోగొట్టుకున్నప్పుడు కుటుంబం శరీరంలా మిగిలిపోతుందిబతికే ఉన్నా ప్రాణం లేని శరీరం.మనకు మార్పు అవసరం. సంభాషణ అవసరం. వినడం అవసరం. అర్థం చేసుకోవడం అవసరం. ప్రేమ అంటే నియంత్రణ కాదు, ప్రేమ అంటే అనుమతించడం. పిల్లల నిర్ణయం మనకు నచ్చకపోవచ్చు, కానీ వారి సంతోషాన్ని అంగీకరించడం మనం వారికి ఇచ్చే గొప్ప వరం.సంఘాలు దేవాలయాలు నిర్మించక ముందు, మనసులను నిర్మించాలి. కుటుంబాలు గోడలు కాదుబీ హృదయాలు కలిసే స్థలాలు కావాలి. మనిషి విలువలు పుస్తకాలలో కాదుమన ప్రవర్తనలో కనిపించాలి. పిల్లలు మనలను చూసి నేర్చుకుంటారు. మనం ప్రేమతో నడిస్తే వారూ ప్రేమతోనే ఎదుగుతారు. మన కఠినత, మన అహంకారం, మన కోపంయకుటుంబాలను చీల్చేస్తే, మనం నిర్మించేది ఏ భవిష్యత్?మనకు ఇంకా కాలం ఉందిమళ్లీ మనసును గుర్తు తెచ్చుకోవడానికి. బంధాలను మాటలతో కాపాడుకోవడానికి. ప్రేమను బతికించడానికి. ఆగిపోవాలి, ఆలోచించాలి, మాట్లాడుకోవాలి. ఎందుకంటే కుటుంబం విచ్ఛిన్నమైతేసమాజం కూడా పతనం అవుతుంది.

# జిల్లా స్థాయి అథ్లెటిక్స్, చెస్ పోటీలకు ఎంపికైన త్రివిధ పాఠశాల విద్యార్థులు.



**నూజివీడు:నవంబర్ 4 (వార్తాప్రభ ప్రతినిధి)** ఏలూరు జిల్లా అథ్లెటిక్స్ 3 కిలో మీటర్ రన్నింగ్ మరియు చెస్ టీంకు త్రివిధ పాఠశాల విద్యార్థులు ఎంపి కయ్యారు. పాఠశాలకు చెందిన సాయన ప్రణవ్ 10 క్లాస్ అథ్లెటిక్స్ లో, నక్కనబోయిన గీతిక 10 క్లాస్ చెస్ విభాగంలో జిల్లా స్థాయి పోటీల్లో పాల్గొంటారని పాఠశాల ప్రిన్సిపల్ శ్రీనివాస్ తెలిపారు. జిల్లా స్థాయిలో కూడా తమ పాఠశాల విద్యార్థులు రాణిస్తారని ఆకాంక్షించారు. క్రీడాకారులను ఉపాధ్యాయులు, విద్యార్థులు అభినందించారు.





జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ కు మద్దతుగా మధురానగర్ డివిజన్ కు చేరుకున్న డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క,ఆయనతోపాటు పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్. షబ్బీర్ అలీ. వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్. గిడ్డంగుల చైర్మన్ రాయల్ నాగేశ్వరరావు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలతో మమేకమై గెలుపు దిశగా సన్నాహకా సమావేశాలు **వార్తా ప్రభ,అమీర్‌పేట**

# అలరించిన గాయకులు, వ్యాఖ్యాత కరక రాజబాబు భక్తి సంగీత గీతాలాపన



**అంతర్వేది,నవంబర్ 4 (వార్తాప్రభ) :** శ్రీ లక్ష్మి నరసింహస్వామి వారి దేవస్థానంలో దేవస్థాన చైర్మన్ రాజా బహదూర్,సహాయ కమిషనర్ మరియు కార్యనిర్వహణాధికారి వరప్రసాద్ ఆధ్వర్యం లో జరిగిన "మహా శాంతి హెూమం" సందర్భంగా ఆకాశవాణి గాయకులు, వ్యాఖ్యాత కరక రాజు బాబు,కాకినాడ వారిచే "భక్తి సంగీత గీతాలాపన" కార్యక్రమం అఖండ భక్త కోటి సమక్షంలో విజయవంతంగా జరిగింది. ఈ సందర్భంగా దేవస్థాన చైర్మన్ రాజా బహదూర్,సహాయ కమిషనర్ వరప్రసాద్ ఆలయ మర్యాదలతో దుషాలువ కప్పి,నగదు బహుమతిని అందిస్తూ అభినందనపూర్వకంగా సత్కరించారు.

# ఎన్ సీసీ క్యాడేట్లకు సర్టిఫికెట్ల బహూకరణ



**తోట్లవల్లూరు,నవంబర్ 4 (వార్తాప్రభ) :** విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకుని ఉన్నత శిఖరాలకు ఎదగాలని తోట్లవల్లూరు జడ్పీ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఫణి రాజమోహన్ సూచించారు. స్థానిక జడ్పీ పాఠశాలలో గత రెండేళ్లుగా శిక్షణ పొందుతున్న ఎన్ సీసీ క్యాడేట్లకు మంగళవారం సర్టిఫికెట్ల పంపిణీ కార్యక్రమం జరిగింది. శిక్షణ పూర్తయిన ఎన్ సీసీ క్యాడేట్లకు ప్రధానోపాధ్యాయుడు ఫణి రాజమోహన్, ఎన్ సీసీ సెకండ్ ఆఫీసర్ రియాజ్ భాషా సర్టిఫికెట్లను అందజేశారు. భవిష్యత్తులో ఉన్నత విద్యా, ఉద్యోగ అవకాశాలకు ఈ సర్టిఫికెట్లు ఎంతో ఉపయోగపడతాయని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో హవాల్దార్ లలిత్ సింగ్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# క్రీడా రంగంలో సత్తా చాటిన నూజివీడు బెతెస్థా ఇంటిగ్రేటెడ్ పాఠశాల విద్యార్థినులు

## -బాలికల విభాగంలో జిల్లా స్థాయికి ఎంపిక!



**నూజివీడు,నవంబర్ 4 (వార్తాప్రభ) :** నూజివీడు బెతెస్థా ఇంటిగ్రేటెడ్ స్కూల్ విద్యార్థినులు తమ క్రీడా నైపుణ్యంతో పాఠశాలకు కీర్తిని తెచ్చిపెట్టారు. నవంబర్ 3, 2025న విస్సన్నపేట సమీపంలోని నరసరావుపేట ప్రభుత్వ పాఠశాల ప్రాంగణంలో జరిగిన డివిజన్ స్థాయి అండర్-14 (U-14) బాలికల క్రీడా పోటీల్లో వీరు అత్యద్భుత ప్రదర్శన చేసి, జిల్లా స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. వీరిలో 9వ తరగతి విద్యార్థిని శ్యామల గ్రేస్ ప్రసన్న షార్ట్‌పుట్ విభాగంలో తన శక్తిని ప్రదర్శించి ద్వితీయ స్థానం కైవసం చేసుకోవడంతో పాటు జిల్లా స్థాయికి ఎంపికైంది. 7వ తరగతి విద్యార్థిని పామర్తి లక్ష్య శ్రీ హాసిని 100 మీటర్ల పరుగు పందెంలో తన వేగంతో తృతీయ స్థానం సాధించి, జిల్లా స్థాయి పోటీల్లో ఆడేందుకు అర్హత పొందింది. డివిజన్ స్థాయిలో అద్భుత విజయం సాధించి, జిల్లా స్థాయికి ఎంపికైన ఈ క్రీడాకారిణులను పాఠశాల యాజమాన్యం, ప్రిన్సిపాల్ మరియు క్రీడా ఉపాధ్యాయులు ప్రత్యేకంగా అభినందించారు. జిల్లా స్థాయిలో కూడా విజయం సాధించి, రాష్ట్ర స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు.

# నావాబుపేట లోశానిటేషన్ ను పరిశీలించి న ఎం.పి.డి.ఓ.శ్రీను



**పెనుగంచిప్రోలు,నవంబర్ 4 (వార్తాప్రభ) :** పెనుగంచిప్రోలు మండలం లోని నవాబుపేట గ్రామంలో మంగళవారం శానిటేషన్ కార్యకలాపాలను ఎంపీడీవో జి. శ్రీను మరియు డిప్యూటీ ఎంపీడీవో కె. సుబ్బారావు పరిశీలించారు. గ్రామంలోని శుభ్రత, చెత్త నిర్వహణ, డ్రైనేజ్ పరిశుభ్రత, పబ్లిక్ ప్రదేశాల పరిశుభ్రతపై సమగ్రంగా సమీక్ష నిర్వహించారు. సిబ్బంది నిర్దేశిత విధంగా పనులు చేయాలని, శానిటేషన్ కార్యక్రమాల్లో మరింత మెరుగులు దిద్దాలని పంచాయతీ అధికారులు సూచించారు..

# శ్రీశ్రీశ్రీ రుక్మిణి సత్యభామ సమేత శ్రీ వేణుగోపాల స్వామి వారి ఆలయంలో ఓం కార శివలింగ రూపం...



**పెనుగంచిప్రోలు, నవంబర్ 4 (వార్తాప్రభ) :** పెనుగంచిప్రోలు గ్రామంలోని పవిత్ర మ-ునేటి ఒడ్డున వేంచేసి ఉన్న శ్రీ శ్రీ శ్రీ రుక్మిణి సత్యభామ సమేత శ్రీ వేణుగోపాల స్వామి వారి ఆలయంలో కార్తీక మాసాన్ని పురస్కరించుకొని గ్రామానికి చెందిన భక్తుడు పొదుగు ప్రసాద్ ఓంకార శివలింగ రూపం లో కార్తీక దీపాలను వెలిగించారు. భక్తుడు ప్రసాద్ వేసిన ఓంకార శివలింగ రూపం భక్తులను ఎంతగానో ఆకర్షించింది....

# 7న కె.టి.ఆర్. మహిళా కళాశాలలో జాబ్ మేళా..

## -నిరుద్యోగ యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి.. జిల్లా కలెక్టర్ డి.కె.బాలాజీ



**గుడివాడ,నవంబర్ 4 (వార్తాప్రభ) :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో, జిల్లాలోని నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించుటకు గాను ఈనెల 7వ తేది (శుక్రవారం) ఉదయం కె.టి.ఆర్ ఉమెన్స్ కాలేజీ నందు "జాబ్ మేళా" నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ డి.కె.బాలాజీ తెలియజేశారు. ఈ జాబ్ మేళాలో యాక్సిస్ బ్యాంక్, జపనీస్ వీచీజ - చీూ ఇన్స్ట్రుమెంట్స్ ప్రైవేట్ లిమిటెడ్, అమెరికన్ వీచీజ - కోల్గేట్ పల్మోలివ్ లిమిటెడ్, ముక్కు ఫైనాన్షియల్ కన్సల్టింగ్ ప్రైవేట్ లిమిటెడ్, ఎణదీ ఫైనాన్షియల్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్, బంధన్ బ్యాంక్ లిమిటెడ్, వరుణ్ మోటార్స్ ప్రైవేట్ లిమిటెడ్, మోహన్ స్పింటెక్స్ ఇండియా లిమిటెడ్, టెక్నోటాస్క్ బిజినెస్ సొల్యూషన్స్ ప్రైవేట్ లిమిటెడ్, అపోలో ఫార్మసి, శ్రీనివాస ట్రాక్టర్స్- ఎస్కార్ట్స్ లిమిటెడ్ వంటి ప్రముఖ కంపెనీల వారు పాల్గొంటున్నారని ఉపాధి అధికారి/డిజిగ్నేటెడ్ ఆఫీసర్ డి.విక్టర్ బాబు మరియు జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి డా॥ పి.నరేష్ కుమార్ తెలిపారు. ఈ కంపెనీలలో గల ఉద్యోగాలకు టెన్త్, ఇంటర్, ఐటిఐ, డిప్లొమా, డిగ్రీ, బి.ఫార్మసి పూర్తిచేసిన 18 నుండి 35 సంవత్సరాల లోపు యువత అర్హులని, ఎంపిక అయిన వారికి వేతనము మరియు ఇతర సౌకర్యాలతో కూడిన ఉద్యోగ అవకాశాలు కలవని, నవంబర్ 7న నిర్వహించబోయే జాబ్ మేళాకు హాజరయిన అభ్యర్థులకు ఇంటర్వ్యూలు నిర్వహించడం ద్వారా సదరు ఉద్యోగాలకు ఎంపిక చేయనున్నట్లు తెలిపారు. ఆసక్తి మరియు తగిన అర్హతలు గల అభ్యర్థులు ముందుగా https:// naipunyam.ap.gov.in/ user-registratio అ లింక్ నందు తప్పనిసరిగా తమ పూర్తి వివరాలతో రిజిస్టర్ కావడంతోపాటు, సదరు జాబ్ మేళాకు రెజ్యూమె లతో లేదా బయోడేటా ఫోరమ్ లతో పాటు ఆధార్, ఆధార్ కు లింక్ అయిన ఫోన్ నంబర్, పాన్ మరియు సర్టిఫికెట్ల జిరాక్సు కాపీలతో రావాలని తెలిపారు. మరిన్ని వివరాలకు 984 88 19682, 96666 54641 నంబర్లను సంప్రదించాలని తెలిపారు.

# పేదరికంలో ఉన్న కుటుంబాలకు.. జీవనోపాధులు కల్పించి చేయూతనివ్వాలి - జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ





**గుడివాడ,నవంబర్ 4 (వార్తాప్రభ) :** గుడ్లవల్లేరు మండలంలోని బంగారు కుటుంబాలకు జీవనోపాదులు కల్పించి పేదరికం నుండి బయటపడేందుకు చేయూతనందించాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ అధికారులను ఆదేశించారు. గుడ్లవల్లేరు మండలం డోకిపర్రు గ్రామంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం ప్రాంగణంలోనీ కళ్యాణ మండపంలో డిఆర్ డి ఎ ఆధ్వర్యంలో పి-4 కార్యక్రమం పై ఏర్పాటుచేసిన కమ్యూనిటీ రిసోర్స్ పర్సన్ ల సమీక్షా సమావేశంలో జిల్లా కలెక్టర్ పాల్గొని దిశా నిర్దేశం చేశారు. తొలుత జిల్లా కలెక్టర్ గుడ్లవల్లేరు మండలంలోని కమ్యూనిటీ రిసోర్స్ పర్సన్లు, వారికి అప్పగించిన బంగారు కుటుంబాలలో ఎవరు ఎలా ఉన్నారు, వారికి ఏమి కావాలి అనే అంశాలపై అభిప్రాయాలను సచివాలయాల వారీగా అడిగి తెలుసుకున్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ పరంగా పింఛన్లు రావాల్సిన వారికి అందించే ఏర్పాటు చేస్తామని మురుగునీటి వ్యవస్థను బాగు చేస్తామని, దివ్యాంగులకు సహకారం అందిస్తామని చెప్పారు. బంగారు కుటుంబాలు కోరిన విధంగా వివిధ రకాల వ్యాపారాలు చేసుకొనుటకు వారికి చేయూతను అందించి జీవనోపాదులు కల్పించేందుకు మెగా ఇంజనీరింగ్ ప్రతినిధులు ప్రత్యేక చొరవ చూపి తగిన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో డిఆర్డిఏ పిడి హరిహర నాథ్, గుడివాడ నియోజకవర్గ ప్రత్యేక అధికారి, జిల్లా పశుసంవర్ధక అధికారి చిన్న నరసింహులు, గుడ్లవల్లేరు తహసిల్దారు లోక రాజ్, ఎంపీడీవో ఇమ్రాన్, వెలుగు ఏపీఎం పాండురంగ ప్రసాద్, మెగా ఇంజనీరింగ్ లిమిటెడ్ ప్రాజెక్టు మేనేజర్ శివరామకృష్ణ, శిక్షణ అధిపతి జిల్లాని, వెంకటరత్నం ఏపీ మాస్ ట్రైనర్ బలరాం, యువ నిపుణులు మణికంఠరావు, వీఆర్వో వేణుగోపాల స్వామి, పలువురు సి ఆర్ పి లు పాల్గొన్నారు.

# అవకాశాలను అందిపుచ్చుకొని పేదరికం నుండి బయటపడాలి - జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ





**గుడివాడ,నవంబర్ 4 (వార్తాప్రభ) :** వచ్చిన అవకాశాలను అందిపుచ్చుకొని పేదరికం నుండి బయట పడాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ శిక్షణార్థులకు పిలుపునిచ్చారు. గుడ్లవల్లేరు మండలం డోకిపర్రు గ్రామంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం ప్రాంగణంలో పిఫోర్ మార్గదర్శి మెగా ఇంజనీరింగ్ లిమిటెడ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన నైపుణ్య అభివృద్ధి కేంద్రంలో 45 మంది ఎలక్ట్రీషియన్లు, ప్లంబర్లకు తొలి బ్యాచ్ శిక్షణ తరగతులు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ముఖ్యఅతిథిగా విచ్చేసి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వము, ప్రైవేటు, ప్రజల భాగస్వామ్యం పేరుతో పి-4 కార్యక్రమాన్ని చేపట్టిందన్నారు. సమాజంలో కష్టపడి ఒక ఉన్నత స్థానానికి వచ్చిన వ్యక్తులు తనలాగా తపనపడి పేదరికం నుండి బయటపడాలనే బంగారు కుటుంబాల వారికి సహాయం చేసేందుకు పి ఫోర్ మార్గదర్శిలు ముందుకు వస్తున్నారన్నారు. నైపుణ్య శిక్షణ అవకాశాలు వచ్చినప్పుడు శ్రద్ధతో నేర్చుకుని జీవితంలో మంచి స్థానంలో స్థిరపడాలన్నారు. ఇంటి నిర్మాణంలో ఎలక్ట్రీషియన్లకు, ప్లంబర్లకు డిమాండ్ బాగా ఉందని, మంచి పనితనం నైపుణ్యం ఉంటే ఉపాధికి ఎన్నో అవకాశాలు ఉన్నాయని, హైదరాబాదు, బెంగళూరు వంటి నగరాలలో ఓలా, ఊబర్ క్యాబ్లు, ఆటోలు మాదిరిగా అర్బన్ యాప్ పేరుతో ఇంట్లో అవసరమైన పనులకు కొత్త విధానాలు అవలంబిస్తున్నారన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ శిక్షణలో భాగంగా ఏర్పాటు చేసిన వివిధ రకాల పనిముట్లు, పరికరాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో డిఆర్డిఏ పిడి హరిహరనాథ్, గుడివాడ నియోజకవర్గ ప్రత్యేక అధికారి, జిల్లా పశుసంవర్ధక అధికారి చిన్న నరసింహులు, తహసిల్దార్ లోకరాజు, ఎంపీడీవో ఇమ్రాన్, వెలుగు ఏపిఎం పాండురంగ ప్రసాద్, మెగా ఇంజనీరింగ్ లిమిటెడ్ ప్రాజెక్టు మేనేజర్ శివరామకృష్ణ, శిక్షణ అధిపతి జిలాని, ప్రతినిధులు వెంకటరత్నం, శిక్షకులు కిషోర్ తదితర అధికారులు అనధికారులు శిక్షణార్థులు పాల్గొన్నారు.

# భారత మహిళా క్రికెట్ జట్టు ప్రపంచ విజేతగా నిలవడం గర్వించదగ్గ విషయం

## -కుమార్ విద్యా సంస్థల అధినేత పిన్నమనేని వెంకటకుమార్





**నూజివీడు,నవంబర్ 4 (వార్తాప్రభ) :** దేశ చరిత్రలో గుర్తుండిపోయే సుదినమని, ప్రపంచ కప్ విజేతగా భారత మహిళా జట్టు నిలవడం దేశం మొత్తం గర్వించదగినదని కుమార్ విద్యా సంస్థల అధినేత పిన్నమనేని వెంకట్కుమార్ అన్నారు. మహిళా జట్టు ప్రపంచ కప్ ను సాధించిన సందర్భంగా నూజివీడు పట్టణంలో విద్యార్థులతో కలిసి ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా కుమార్ మాట్లాడుతూ గత 47 సంవత్సరాల కల నెరవేరిన సందర్భంగా ఏవత్ దేశ ప్రజలంతా సంబరాలు చేసుకొంటుందన్నారు. భారత దేశ సత్తా మహిళల సత్తా ప్రపంచానికి తెలియజేసిన మహిళా క్రికెట్ టీమ్ అందరికీ పేరు పేరున కృతజ్ఞతలు శుభాకాంక్షలు తెలియజేశారు. రాత్రి ఫైనల్ మ్యాచ్ లో దక్షిణాఫ్రిక తో తలబడిన ఇండియా టీమ్ 52 పరుగుల తేడాతో ఘన విజయం సాధించడం గొప్ప విషయమన్నారు. పూర్వము వంట ఇంటికే పరిమితమైన మహిళలు నేడు అన్ని రంగాల్లో రాణిస్తూ దేశ ప్రగతిని పెంచారన్నారు. గతంలో కొన్ని క్రీడలకే పరిమితమైన మహిళలు నేడు క్రికెట్లో ప్రపంచాన్ని జయించి దేశ కీర్తి ప్రతిష్టలు మరింత పెంచారని కొనియాడారు. బ్యాట్మెంట్, హాకీ, కబాడీ, టెన్నీస్, క్రీడలకే పరిమితమైన మహిళలు నేడు పురుషులకు దీటుగా క్రికెట్ లో ప్రపంచాన్నే జయించడం దేశం మొత్తం గర్వించదగ్గ విషయం అన్నారు.

# విద్యార్థులు ప్రశ్నించే తత్వాన్ని అలవాటు చేసుకోవాలి వీరమాచినేని సత్యప్రసాద్



**హనుమాన్ జంక్షన్,నవంబర్ 4 (వార్తాప్రభ) :** జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో చెకుముకి సైన్స్ సంబరాలు 2025 బాపులపాడు మండల స్థాయిలో జిల్లా పరిషత్ హై స్కూల్ బాపులపాడు నందు జరిగాయి. ఈ సంబరాల్లో ప్రభుత్వ మరియు ప్రైవేటు పాఠశాలల నుంచి 14 జట్టుల పోటీలో ఉండగా ప్రైవేట్ పాఠశాల విభాగంలో ప్రథమ స్థానం, ద్వితీ య స్తానం ఫ్రాంక్ ఇంగ్లీష్ మీడియం స్కూల్, సాయి గీతాంజలి హై స్కూల్, ప్రభుత్వ పాఠశాలల్లో ప్రథమ, ద్వితీయ స్థానాలు జిల్లా పరిషత్ హై స్కూల్ వీరవల్లి, జిల్లా పరిషత్ హై స్కూల్ బాపులపాడు వరుసగా పొందాయని మండల ప్రధాన కార్యదర్శి దారపురెడ్డి భాస్కర్ రావు తెలిపారు. బాపులపాడు మండల గౌరవ అధ్యక్షులు వీరమాచినేని సత్యప్రసాద్ మాట్లాడుతూ విద్యార్థులు పాఠశాల దశ నుంచి ప్రశ్నించే తత్వాన్ని అలవాటు చేసుకోవాలని శాస్త్ర విజ్ఞానమే విద్యార్థుల్ని దేశాన్ని ఉన్నత స్థితిలో ఉంచుతుందని సూచించారు. మండల అధ్యక్షులు వీడియస్ ప్రసాద్ మాట్లాడుతూ విజ్ఞాన శాస్త్రంలో ఆధునిక పోకడలను అందిపుచ్చుకోవాలని తెలిపారు. ఈనెల 23న విజయవాడలో జరిగే జిల్లా స్థాయి పోటీలకు మండల ప్రథమ ద్వితీయ స్థానాలను పొందినవారు సిద్ధంగా ఉండాలని భాస్కర్ సూచించారు. ఈ కార్యక్రమానికి స్థానిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం శ్రీనివాస్, జె వి వి సభ్యులు కే నారాయణ రావు, డి మల్లేశ్వరరావు, ఆర్ వి కే ప్రసాద్,కే రవికుమార్, దారపు రెడ్డి సురేష్, సత్యనారాయణ, వినయ్ గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# కార్తీక పౌర్ణమికీ భారీ ఏర్పాట్లు - ఈవో గోపాలరావు



**గుడివాడ,నవంబర్ 4 (వార్తాప్రభ) :** పవిత్ర కార్తీక మాసోత్సవాలలో భాగంగా ఈ రోజు స్థానిక శ్రీ గౌరీ శంకర స్వామి వారి దేవస్థానం (చిన్న శివాలయం)లో శ్రీ స్వామివారు విశేష అలంకరణలో భక్తులకు దర్శనమిస్తున్న దృశ్యం.. కార్తీకమాస వేడుకలలో భాగంగా నిత్యం స్వామి వారికి ప్రత్యేక అభిషేక, పూజా కార్యక్రమాలు నిర్వహిస్తున్న వేద పండితులు.. ఈ సందర్భంగా ఈవో కందుల గోపాలరావు మాట్లాడుతూ దేవస్థానంలో ఐదవ తేదీ కార్తీక పౌర్ణమి వేడుకలకు అన్ని ఏర్పాట్లు చేశామని వెల్లడించారు.

# టి. జె.పి.ఎస్. కళాశాల లో పి.జి. విద్యార్థులకు జరిగిన ఆగమన కార్యక్రమం





**గుంటూరు,నవంబర్ 4 (వార్తాప్రభ) :** స్థానిక టి. జె.పి.ఎస్. కళాశాల (స్వయంప్రతిపత్తి) లో పి.జి. కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య ఎస్. అనితాదేవి అద్యక్షతన, పి.జి. మొదటి సంవత్సర విద్యార్థులకు ఆహ్వానం పలుకుతూ 'దీక్షారంభ్' అనే పేరుతో ఆగమన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికీ ప్రముఖ సైకాలజిస్ట్ డాక్టర్ డి.సరోజ ముఖ్య అతిథిగా విచ్చేశారు. ముందుగా ప్రిన్సిపాల్ అనితాదేవి మాట్లాడుతూ, కళాశాలలో చేరిన మొదటి రోజు నుండే ప్రతి విద్యార్థి 'నేను బాగా చదువుకొని, దేశం గర్వించేలా ఉన్నంతం గా జీవితంలో స్థిరపడాలి' అనే దీక్షను ప్రారంభించి, దానిని ప్రతి నిత్యం ఆచరించాలని హితవు పలికారు. ఈ కార్యక్రమ ముఖ్య అతిధి డాక్టర్ సరోజ మాట్లాడుతూ, ప్రతి విద్యార్థి ఒక నిర్దిష్టమైన లక్ష్యాన్ని ఏర్పరచుకొని, ఎటువంటి చెడు వ్యసనాలకు లోనుకాకుండా, అందరితో స్నేహంగా ఉంటూ, అచంచలమైన ఆత్మ విశ్వాసంతో జీవితంలో ముందుకు సాగిపోవాలని కాంక్షించారు. విద్యార్థులు తమ వ్యక్తిత్వం మరియు మానసిక స్థితిని గురించి తామే తెలుసుకొనుటలో దోహదపడే స్వీయ అంచనా ప్రశ్నావళి పరీక్షలు నిర్వహించి, వారియొక్క సందేహాలను నివృత్తి చేశారు. అనంతరం, ప్రతి విద్యార్థితో 'దీక్షారంభ్ ప్రతిజ్ఞను' చేయించారు. ఈ కార్యక్రమంలో డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డా. కామేశ్వర శాస్త్రి, అధ్యాపకులు మరియు విద్యార్థినీ,విద్యార్థులు పాల్గొన్నారు.

# టిడిపి నాయకుడు నన్నా పుట్టినరోజు వేడుకలు



**కంకిపాడు,నవంబర్ 4 (వార్తాప్రభ) :** మండల కేంద్రమైన కంకిపాడులో తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు కంకిపాడు గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ నాయకుడు షేక్ నన్నా పుట్టినరోజు వేడుకలను టిడిపి నాయకులు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. దీనిలో భాగంగా టిడిపి సీనియర్ నాయకులు తుమ్మలపల్లి హరికృష్ణ, అన్నె రామారావు, పులి శ్రీనివాసరావు, మార్కెట్ యార్డ్ డైరెక్టర్ గోగినేని రమణ నన్నా ను శాలువాతో సన్మానించి పుష్పగుచ్ఛం అందజేశారు. అనంతరం కేక్ కటింగ్ నిర్వహించి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కొప్పరాజు సురేష్, కాకుమాను రమేష్, ఏనుగు జయ, బాజీ, విక్రమ్, నాంచారయ్య, వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

# జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలోమెటీరియల్ పంపిణి



**హనుమాన్ జంక్షన్,నవంబర్ 4 (వార్తాప్రభ) :** మద్దాయి కుంట జిల్లా పరిషత్ హై స్కూల్ లోని 8వ తరగతి విద్యార్థులు కేంద్ర ప్రభుత్వం నిర్వహించే నేషనల్ మీన్స్ మెరిట్ స్కాలర్షిప్నాకు ఉపయోగపడే విధంగా మాజీ ఎమ్మెల్సీ మరియు జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర అధ్యక్షులు కేఎస్ లక్ష్మణ్ రావు చే తయారు చేయబడిన మెటీరియల్ను పాఠశాల ప్రధానోపాధ్యాయులు మరియు జె వి వి సభ్యులు దారపు రెడ్డి భాస్కరరావు చేతుల మీదుగా ఈరోజు విద్యార్థులకు అందించడం జరిగింది. 8వ తరగతి విద్యార్థిని విద్యార్థులు ఈ మెటీరియల్ ఉపయోగించుకుని జాతీయ స్కాలర్షిప్ కు అర్హత పొందేందుకు దోహదపడుతుందని అందరూ బాగా ఉపయోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఇంగ్లీషు ఉపాధ్యాయుల బి జాన్సన్, తెలుగు ఉపాధ్యాయులు శివ నాగరాజు, భౌతికశాస్త్ర ఉపాధ్యాయులు తోలేటి తులసి, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# రైతు కంటతడి పెడితే రాష్ట్రానికే అరిష్టం

● ఎన్యుమరేషన్ జాడలేదు ●అడ్రస్ లేని పంటల బీమా ● కూటమి ప్రభుత్వం పై మాజీ సీఎం వైయస్ జగన్ విమర్శలు





**పెడన,నవంబర్ 4 (వార్తాప్రభ) :** రైతు కంట రైతు కంట తడి పెడితే అది రాష్ట్రానికే అరిష్టమని మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అన్నారు. రాష్ట్రంలోని 25 జిల్లాల్లో తుఫాను ప్రభావం వల్ల 15 లక్షల ఎకరాల్లో పంట నష్టం జరిగిందని ఆయన అన్నారు. గోదావరి నుంచి శ్రీకాకుళం కర్నూలు వరకు ఈ నష్టం జరిగిందన్నారు. తుఫాన్ నేపథ్యంలో జగన్మోహన్ రెడ్డి మంగళవారం నాడుపెడన నియోజక వర్గం లోని గూడూరు మండలం ఆకుమర్రు లాకు రామరాజుపాలెం గ్రామాలకు వచ్చారు. ఈ సందర్భంగా ఆయన జిల్లాపరిషత్ చైర్మన్ ఉప్పాల హారిక నియోజకవర్గం వైసిపి ఇంచార్జ్ ఉప్పాల రాము వెంటారాగా స్వయంగా పొలాల్లోకి దిగి తడిసిపోయిన పంటను పరిశీలించారు. అలాగే రైతులు రమేష్ ప్రసాద్ సాయిబాబు లతో మాట్లాడి పలు విషయాలను అడిగి తెలుసుకున్నారు. తాము ఎదుర్కొంటున్న ఇబ్బందులను రైతులు జగన్మోహన్ రెడ్డికి వివరించారు. గడచిన 18 నెలల్లో 16 సార్లు ప్రకృతి వైపరీత్యాలు రాగా ప్రభుత్వం ఏ ఒక్కరికి కూడా రూపాయి సహాయం చేయలేదని జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పై ధ్వజమెత్తారు. ఇన్పుట్ సబ్సిడీ కూడా ఇవ్వలేదని ఆరోపించారు. తమ హయాంలో రైతుల పక్షాన ఇన్సూరెన్స్ చేయించేవారమని ప్రకృతి వైపరీత్యాలు సంభవించి నప్పుడు 20 వేల రూపాయల వరకు రైతుకు లాభం కలిగేదని వివరించారు. పెట్టుబడి సాయం లేదు కదా అన్నదాత సుఖీభవ పేరుతో 20,000 ఇస్తామని చెప్పి ఇప్పటికీ 5000 మాత్రమే ఇచ్చారని రైతులు మాజీ సీఎంతో అన్నారు. ప్రభుత్వ హయాంలో 85 లక్షల మంది రైతులకు భీమా చేయించామని జగన్ అన్నారు. ఇప్పటికీ 600 కోట్ల రూపాయలుఇన్పుట్ సబ్సిడీ బకాయిలు ఉన్నాయని అన్నారు. రైతు కన్నీరు పెడితే రాష్ట్రం కు అరిష్టం అని చెప్పారు చంద్రబాబు నాయుడు మైండ్ సెట్ రైతులకు వ్యతిరేకమని జగన్ ఉద్యోగచంద్రబాబు నాయుడు మైండ్ సెట్ రైతులకు వ్యతిరేకమని జగన్ ఎద్దేవా చేశారు. కూటమి ప్రభుత్వం హయాంలో కౌలు రైతులకు అన్యాయం జరుగుతుందని అన్నారు. రానున్న రబీ పంటకు అయినా రైతులకు ఇన్సూరెన్స్ చేయించాలని జగన్ డిమాండ్ చేశారు. తాము ఎరువులు బ్లాక్ లో కొనుగోలు చేయవలసి వస్తుందని రైతులు జగన్ కు ఫిర్యాదు చేశారు.

# ఏఐ అనేది మంచికి ఉపయోగిస్తే అనేక ప్రయోజనాలు ఉంటాయి

● చెడుకు ఉపయోగిస్తే అంతే దుష్ప్రయోజనాలు ఉంటాయి - ప్రొఫెసర్ హరి కిరణ్ వేగి





**విజయవాడ లీగల్, నవంబర్ 4 (వార్తాప్రభ) :** కే ఎల్ యు యూనివర్సిటీ ప్రొఫెసర్ హరి కిరణ్ వేగి చే ది బెజవాడ బార్ అసోసియేషన్ మరియు ఆల్ ఇండియా లాయర్స్ యూనియన్ (ఏఐఎల్ యు) వారు కలిసి సంయుక్తంగా ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ ఇన్ లీగల్ ప్రాక్టీస్ అనే అంశం మీద మంగళవారంన బెజవాడ బార్ అసోసియేషన్ హాల్ లో సెమినార్ నిర్వహించారు. ఈ సందర్భంగా బెజవాడ బార్ ప్రెసిడెంట్ ఎ కె బాష మాట్లాడుతూ ఏఐ వచ్చిన తరువాత అన్ని సులభతరం అయ్యాయని మనిషి మేధస్సు తో పాటు పోటీ పడుతుందని అలా అని దీనివలన ఉద్యోగ అవకాశాలు పోవు అని ఇది కేవలం మనకి అసిస్టెన్స్ ఇవ్వడానికి మాత్రమే పనిచేస్తుందని దీనిని ఉపయోగించి మన పని ఎంతో మెరుగుగా చేసుకోవచ్చు అని అంతేకాకుండా దీని వలన వచ్చే దుష్ప్రయోజనాలను కూడా మనం నివారించవచ్చని ఉదాహరణగా సినిమా హీరో చిరంజీవి సంఘటనను గుర్తుచేసి ఆయన పర్మిషన్ లేకుండా ఆయన ఫోటోని ఉపయోగించరాదని కోర్టు నుంచి ఆర్డర్ ను కూడా తీసుకువచ్చారని ఏ ఐ అనేది మంచికి ఉపయోగిస్తే చాలా ప్రయోజనాలు ఉన్నాయని అలానే చెడుకు ఉపయోగిస్తే దుష్ప్రయోజనాలు కూడా కలుగుతా యని హెచ్చరిస్తూ ఏ ఐ గురించి వివరించిన ప్రొఫెసర్ కి ధన్యవాదాలు తెలియజేశారు. ఏపీ బార్ కౌన్సిల్ మెంబర్ సుంకర రాజేంద్ర పసాద్ మాట్లాడుతూ ఏఐ అనేది మన న్యాయవాద వృత్తికి ఎంతో దోహదపడుతుందని అంతకుముందు ఒక జడ్జిమెంట్ కావాలంటే దానిని వెతకడం కోసం ఎన్నో రోజులు పెట్టేదని ఇప్పుడు ఈ ఏఐలో నిమిషాల్లో జడ్జిమెంట్లు మనకి వచ్చేస్తు న్నాయని ఇది మన పనిని చాలా సులభతరం చేసిందని న్యాయవాద వృత్తిలో ఇది కీలక పాత్ర పోషిస్తుందని మనం ఇంకా ఎంతో తెలుసుకోవాలని దీనిని ఉపయోగించి జూనియర్ న్యాయవాదులు త్వరగా సబ్జెక్టుని నేర్చుకోవచ్చని తెలియజేశారు. ప్రొఫెసర్ హరికిరణ్ వేగి ఏఐ గురించి ఎంతో చక్కగా వివరించి న్యాయవాద వృత్తిలో ఏఐని ఏ విధంగా ఉపయోగించి వాళ్లకు కావాల్సిన సమాచారాన్ని పొందవచ్చు ఎంతవరకు ఉపయోగించుకోవాలి అన్న అంశాలపై ఒక గంట సేపు పాటు సెమినార్లు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గవర్నింగ్ బాడీ తో పాటు సీనియర్ న్యాయవాది పద్మనాభం గారు మరియు సీనియర్ జూనియర్ న్యాయవాదులు పాల్గొని ఏఐ గురించి న సమాచారాన్ని ఎంతో చక్కగా అవగాహన చేసుకున్నారు. ఈ విధంగా ఏఐ గురించి సెమినార్ను నిర్వహించి బీబీఏ న్యాయవాదులను ఏఐ మీద విజ్ఞానవంతులని చేసినందుకు ప్రొఫెసర్ హరి కిరణ్ కి ధన్యవాదాలు తెలియజేస్తూ వారిని ఘనంగా సత్కరించారు. తదుపరి భారత దేశంలోనే మొట్టమొదటిసారిగా మహిళా క్రికెట్ జట్టు ప్రపంచ కప్ ని గెలిచిన శుభ తరుణంలో మహిళా కార్యదర్శి మహిళా క్రికెట్ జట్టుకి శుభాకాంక్షలు తెలుపుతూ మహిళలంతా కేకు కట్ చేసి వేడుకలను చేశారు.

# జగనన్నకు ఘన స్వాగతం పలికిన వైసీపీ నాయకులు

**పెడన,నవంబర్ 4 (వార్తాప్రభ) :** తుఫాన్ ప్రభావంతో నష్టపోయిన రైతులను పరామర్శించేందుకు మంగళవారం నాడు నియోజకవర్గానికి వచ్చిన మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి నాయకులు కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. వాస్తవానికి మధు సీఎం ఉదయం 10 గంటలకు వస్తారని పార్టీ పరంగా ప్రచారం జరిగింది. అయితే ఆయన వచ్చేటప్పటికి మధ్యాహ్నం అయితే ఆయన వచ్చేటప్పటికి మూడు గంటలు అయింది. అంటే ఐదు గంటలఆలస్యం జరిగిందన్నమాట. అయినప్పటికీ నాయకులు కార్యకర్తలు గూడూరులోనే ఆయన కోసం మండు టెండలోనే ఓర్పుగా ఎదురు చూశారు. విజయవాడ నుంచి జగన్ బయలుదేరిన తర్వాత దారి పొడవునా జనం అభిమాన నాయకునికి అడుగడుగునా అడ్డు తగలడంతో ఈ ఆలస్యం జరిగింది. జడ్పీ చైర్మన్ ఉప్పాల హారికా రాము ఆధ్వర్యంలోజిల్లా వైసిపి అధ్యక్షులు పేర్ని నాని మాజీ మంత్రి కొడాలి నాని మాజీ శాసనసభ్యులు వల్లభనేని వంశీ నియోజకవర్గం నేతలు బూరగడ్డ శ్రీకుమార్ సంగా మధు రాజులపాటి వాణి అచ్యుతారావు మైలా రత్నకుమారి కటకం



నాగకుమారి ప్రసాద్ బందారు ఆనందప్రసాద్ బళ్ళ గంగయ్య పిన్నింటి మహేష్ బొడ్డు శ్యామల దేవి వన్నం శ్రీలత రహేతున్నీసా గుడిసేవ ధరణి తేజ నల్లా నాగలక్ష్మి దావు భైరవ లింగం గరికపాటి రామా నాయుడు కొండవీటి నాగబాబు మాదాసు బాబురావు తదితరులు ఈ కార్యక్రమం లో పాల్గొన్నారు.

# చల్లపల్లి ఎస్టేట్ దేవాలయాలను దర్శించిన ప్రిన్సిపల్ సెక్రటరీ..



**మోపిదేవి/అవనిగడ్డ,నవంబర్ 4 (వార్తాప్రభ) :** చల్లపల్లి ఎస్టేట్ దేవాలయాలైన మోపిదేవి శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారి ఆలయం, పెదకళ్ళేపల్లి శ్రీ దుర్గా నాగేశ్వర స్వామి వారి ఆలయాలను దేవాదాయ ధర్మాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ హరి జవహర్ లాల్ ఐఏఎస్ కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. వీరికి ఆలయ డిప్యూటీ కమిషనర్ మరియు ఆలయ కార్యనిర్వాహణ అధికారి దాసరి శ్రీరామ వరప్రసాదరావు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. తొలుత మోపిదేవి శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారి ఆలయంలో నాగపుట్టలో పాలుపోసి మొక్కుబడులు తీర్చుకున్న అనంతరం గర్భాలయంలో కొలువుదీరిన శ్రీ స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం పెదకళ్ళేపల్లిలో వేంచేసియున్న శ్రీ దుర్గా నాగేశ్వర స్వామి వారి ఆలయాన్ని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ సహాయ కమిషనర్ మరియు కార్యనిర్వహణాధికారి దాసరి శ్రీరామ వరప్రసాదరావు ఆయనను ఆలయ మర్యాదలతో ఘనంగా సత్కరించి, అందజేసి, శ్రీ స్వామి వారి చిత్రపటాన్ని బహుకరించారు. ఆలయ అర్చకులు వేద ఆశీర్వచనాలు అందించి తీర్థప్రసాదాలు అందించారు.

# సెంట్రల్ నియోజకవర్గ ప్రభుత్వ ఖాజీకి నియామక పత్రం అందించిన ఎమ్మెల్సీ



**విజయవాడ, నవంబర్ 4 (వార్తాప్రభ) :** సెంట్రల్ నియోజకవర్గ గవర్నమెంట్ ఖాజీ సయ్యద్ షాబాషి (అబ్దుల్లా) గారికి ప్రభుత్వ నియామక పత్రాని నేడు విజయవాడలొని సింగ్ నగర్ లోని ఎమ్మెల్సీ క్యాంపు కార్యాలయంలో ఎన్టీఆర్ జిల్లా శాసనమండలి సభ్యులు ఎండి రుహుల్లా అందచేశారు. అనంతరం శాలువతో నూతన ప్రభుత్వ ఖాజీ సయ్యద్ షాబాషి (అబ్దుల్లా) ను శాలువాతో ఘనంగా సత్కరించారు. మైనార్టీల సమస్యల పరిష్కారం కోసం కృషి చేయాలని ఎమ్మెల్సీ ప్రభుత్వ ఖాజీకి సూచించారు. అనంతరం ఎమ్మెల్సీ క్యాంపు కార్యాలయంలోనే ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పలువురు ముస్లిం మైనార్టీ నాయకులు పాల్గొని ప్రభుత్వ ఖాజీకి అభినందనలు తెలిపారు.

# కాకినాడ నగరపాలక కమిషనర్గా సచ్చిదానంద వర్మ



**కాకినాడ,నవంబర్ 4 (వార్తాప్రభ) :** కాకినాడ నగరపాలక సంస్థ కమిషనర్గా సంగాని సచ్చిదానంద వర్మ (ఎస్ఎస్ వర్మ) రానున్నారు. వర్మ గ్రేటర్ విశాఖ నగరపాలక సంస్థలో ఫైనాన్స్ విభాగం అదనపు కమిషనర్గా సుమారు మూడేళ్ల నుంచి విధులు నిర్వహిస్తున్నారు. ఇప్పటివరకు కాకినాడ నగర పాలక సంస్థకు ఇన్చార్జి కమిషనర్గా కేటీ సుధాకర్ బాధ్యతలు నిర్వహించారు. కమిషనర్గా వర్మ ఈనెల 10వ తేదీ తర్వాత బాధ్యతలు తీసుకోనున్నట్లు తెలిసింది.

# సేంద్రియ సాగుతో అధిక దిగుబడులు

● వర్మీ కంపోస్టును విరివిగా వాడాలి. ● ఆధునిక సాంకేతికతను అందిపుచ్చుకోండి ● ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డాక్టర్ జి. లక్ష్మీశ..





**పెనుగంచిప్రోలు,నవంబర్ 4 (వార్తాప్రభ) :** పెనుగంచిప్రోలు మండలం లోని నవాబుపేట రైతు సేవ కేంద్రం, చెత్త నుండి సంపద తయారీ కేంద్రం పరిశీలన.వ్యవసాయంలో రసాయనాల వాడకాన్ని తగ్గించి, సేంద్రియ పద్ధతులు అమలు చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.లక్ష్మీశ రైతులకు సూచించారు. పెనుగంచిప్రోలు మండలం నవాబుపేట గ్రామ రైతు సేవ కేంద్రాన్ని, చెత్త నుండి సంపద తయారీ కేంద్రాలను నందిగామ ఆర్డిఓ కే. బాలకృష్ణ తో కలసి మంగళవారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ డాక్టర్ జి. లక్ష్మీశ మాట్లాడుతూ.... వ్యవసాయంలో ఆధునిక సాంకేతికతను వినియోగించాలని సూచించారు. మట్టి పరీక్షలు (సాయిల్ టెస్ట్) తప్పనిసరిగా చేయించాలని, వాటి ఫలితాల ఆధారంగా అవసరమైన పోషకాలు అందించాలని చెప్పారు. వర్మీ కంపోస్ట్ వాడడం ద్వారా నేల సారం మెరుగవుతుందన్నారు. చెత్త నుండి సంపద తయారీ కేంద్రంలో పూర్తిస్థాయిలో వర్మీ కంపోస్టును తయారు చేయాలని ఆదేశించారు. తద్వారా ఇటు వ్యర్థాల నిర్వహణతో పాటు, అటు వ్యవసాయ రంగానికి లబ్ధి చేకూరుతుందని చెప్పారు. ఇంటి నుంచి చెత్త సేకరణ విధానం మరింత మెరుగవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక అధికారులు,పంచాయతీ, వ్యవసాయ శాఖల సిబ్బంది, పాల్గొన్నారు.

# గుంత చింత తీర్చిన శివశంకర్ గరికపాటి



**హనుమాన్ జంక్షన్,నవంబర్ 4 (వార్తాప్రభ) :** హనుమాన్ జంక్షన్ నాలుగు రోడ్ల కూడలిలో ప్రధాన రహదారి సంవత్సరం నుండి పరిష్కారం కాని సమస్య గతంలో మట్టితోను,కంకర రాళ్లతోను పూడ్చి ఆర్ & బి సిబ్బంది మమ అనిపించుకున్నారు.అలా పూడ్చిన వారానికే వాహనాల రద్దీతో గుంత గొయ్యి గా మారిపోతుంది. ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందో అక్కడ సమీపంలో ఉండి చూస్తున్న వారికి ఆందోళన, గత వారం రోజులుగా కురుస్తున్న వర్షాలకు అడుగులోతు గొయ్యి ఏర్పడింది. గత నాలుగు రోజులుగాసోషల్ మీడియా ఆందోళన చెందటంతో స్పందించిన ఆంధ్ర ప్రదేశ్ రోడ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్,హనుమాన్ జంక్షన్ కు చెందిన జనసేన నాయకులు గరికపాటి శివ శంకర్ స్పందించారు. యుద్ధప్రాదిపదికన సంబంధిత అధికారుల తో మాట్లాడారు.దగ్గరుండి మరీ ఆ గొయ్యిని పక్కాగా పూడ్పించి. శాశ్వతంగా పరిష్కారం చేశారు. ఈ దృశ్యాన్ని దారినవెళ్ళేవాళ్ళు చూసి శివశంకర్ ను అభినందించారు. ఈ గుంత గొయ్యి గా ఏర్పడటం వలన రోజుకో రోడ్ ప్రమాదం జరుగుతుందని అందుకే యుద్ధప్రాది పదికన చేయించినట్లు చెప్పారు. అలాగే గుడివాడ రోడ్ లో వర్షం వస్తె తటాకం లా మారే ప్రాంతాన్ని అభివృద్ధి చేయాలని కొందరు ఆయన దృష్టికి తేవడంతో ఈ నెల 9 వ తేదీ ఆదివారం తాను ప్రమాణ స్వీకారం చేసిన తరువాత ప్రక్షాళన చేస్తానని శివ శంకర్ గరికపాటి తెలిపారు.

# శ్రీ వెంకటేశ్వరుని దర్శించుకున్న జిల్లా కలెక్టర్ బాలాజీ....



**గుడ్లవల్లేరు,నవంబర్ 4 (వార్తాప్రభ) :** మండలంలోని డోకిపర్రు భూ సమేత శ్రీ వెంకటేశ్వర స్వామివారిని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ మంగళవారం దర్శించుకున్నారు. ఆయనకు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి సన్మానించి... స్వామివారి చిత్ర పటంతో పాటు లడ్డూ ప్రసాదాలను అందించారు. తొలుత ఆయన పేరిట స్వామి వారికి వేద పండితులు ప్రత్యేక పూజలను చేశారు. తహసీల్దార్ బి.లోకరాజు, ఆర్ఐ హనుమంతరావు, వీఆర్వో పురిటిపాటి రవి, సోమగాని సత్యనారాయణ తదితరులు ఉన్నారు.

# విమర్శలు చేసిన వారి నాయకుడు ఇక్కడకు రాలేదు

●డిప్యూటీ సీఎం వచ్చి సమస్యలు తెలుసుకుని హామీ ఇచ్చారు ●గత ప్రభుత్వంలో పవన్, లోకేష్ ఇక్కడి రైతులకు సహాయం చేశారు






**కోడూరు, నవంబర్ 4 (వార్తాప్రభ) :** విమర్శలు చేసిన వాళ్ళ నాయకుడు ఇక్కడకు రాలేదని అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ అన్నారు. మంగళవారం కోడూరు ఎంపీడీఓ కార్యాలయంలో మొంథా తుఫాన్ అనంతర పరిస్థితిపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మీడియాతో ఎమ్మెల్యే మాట్లాడుతూ గత ప్రభుత్వంలో వరదలు వస్తే చంద్రబాబు కరకట్ట మీదుగా పులిగడ్డ వరకు వచ్చి రైతుల సమస్యలు నేరుగా తెలుసుకున్నారన్నారు. వైసీపీ పాలనలో రైతులు ఆత్మహత్య చేసుకుంటే పవన్ కళ్యాణ్, నారా లోకేష్ ఇద్దరు వచ్చి ఆయా కుటుంబాలకు ఆర్థిక సహాయం చేశారని గుర్తు చేశారు. ఈసారి వచ్చిన మొంథా తుఫాన్ నష్టాన్ని చూసి రైతుల కష్టాన్ని తీర్చేందుకు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ స్వయంగా కోడూరు వచ్చి రైతులతో మాట్లాడి, ఆదుకుంటామని భరోసా ఇవ్వటంతో పాటు ఔట్ ఫాల్ స్లూయిజుల నిర్మాణం ఆవశ్యకతపై హామీ ఇస్తే, దానిపై ఇంకా మాజీ ఎమ్మెల్యే విమర్శలు చేయటం విడ్డూరంగా ఉందన్నారు. కృష్ణాజిల్లా పర్యటనకు వచ్చిన వాళ్ళ నాయకుడు జగన్మోహనరెడ్డి అవనిగడ్డ నియోజకవర్గానికి రాకపోవటానికి కారణం ఐదేళ్ల వైసీపీ పాలనలో ఔట్ ఫాల్ స్లూయిజులను నిర్లక్ష్యం చేయటమే అన్నారు. వైసీపీ పాలనలో ఔట్ ఫాల్ స్లూయిజుల కనీస నిర్వహణ కూడా చేయకపోవటం, ఏ ఒక్క పంట కాలువ గేటుకు కూడా కనీసం గ్రీజు కూడా పెట్టకపోవటంతో అన్నీ తుప్పు పట్టిపోయాయన్నారు. గత ప్రభుత్వంలో ఔట్ ఫాల్ స్లూయిజులను, గేట్లను నిర్లక్ష్యం చేసి నియోజకవర్గంలో వినాశనానికి కారకులు కావటంతోనే నియోజకవర్గ పర్యటనకు వాళ్ళ నాయకుడు రాలేదన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే నియోజకవర్గంలో దాదాపు అన్ని కాలువలకు నూతన గేట్లు ఏర్పాటు చేశామన్నారు. నూతన ఔట్ ఫాల్ స్లూయిజుల నిర్మాణానికి తాము రూపొందించిన అంచనాలను ప్రభుత్వం తాజాగా రివైజ్ చేసి నూతన అంచనాలు వేయిస్తున్నట్లు తెలిపారు. పెరిగిన సముద్ర మట్టాలకు అనుగుణంగా ఔట్ ఫాల్ స్లూయిజులను పునర్నిర్మాణం జరిగేలా ప్రభుత్వం దృష్టికి తీసుకెళతామన్నారు. కేవలం తీర గ్రామాల్లో ఐదు వేల ఎకరాలను సాగులోకి తేవటమే లక్ష్యంగా కాకుండా ప్రకృతి విపత్తుల సమయంలో తీరానికి రక్షణ కల్పించేలా ఔట్ ఫాల్ స్లూయిజులను పునర్నిర్మిస్తామన్నారు. నియోజకవర్గంలో సముద్రపు కరకట్టలు, కృష్ణానది కరకట్టలు తన తండ్రి మండలి వెంకట కృష్ణారావు కృషితో నిర్మాణం జరిగితే, వాటిని తన హయాంలో మరమ్మత్తులు చేసినట్లు తెలిపారు. గత ప్రభుత్వం కరకట్టలను విస్మరిస్తే, ఇప్పుడు కూటమి ప్రభుత్వంలో తాను కరకట్టల అభివృద్ధికి కృషి చేస్తున్నట్లు తెలిపారు. కూటమి ప్రభుత్వంలో కరకట్టల సమగ్ర అభివృద్ధికి రూ.5వేల కోట్లతో ప్రతిపాదనలు రూపొందించినట్లు తెలిపారు. గత ప్రభుత్వంలో పరిష్కారం కోరిన సమస్యలు, పోరాటాల ద్వారా లేవనెత్తిన సమస్యలు తమ కూటమి ప్రభుత్వంలో పరిష్కారం చేసేందుకు కృషి చేస్తున్నామన్నారు. మొంథా తుఫాన్ కారణంగా నియోజకవర్గంలో పంట నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకుంటుందన్నారు. విద్యుత్ శాఖకు అపార నష్టం వాటిల్లిందని, మందపాకల లైనులో ఏకంగా 400 విద్యుత్ స్థంభాలు పడిపోయాయన్నారు. విద్యుత్ శాఖ ఉన్నతాధికారులు నియోజకవర్గ విద్యుత్ సమస్య పరిష్కారంపై ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్నట్లు తెలిపారు. ఇప్పటికే పంచాయతీరాజ్ రోడ్ల నష్టం గురించి డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు. అన్ని శాఖల అధికారులు, సిబ్బంది తుఫాన్ సహాయక చర్యలు సమర్ధవంతంగా చేశారన్నారు. ఈ సందర్భంగా సమీక్షా సమావేశంలో శాఖల వారీగా అధికారులు పరిస్థితి వివరించారు. గ్రామాల్లో పారిశుధ్య చర్యలు, డ్రైనేజీల పూడికతీత చేస్తున్నట్లు పంచాయతీ కార్యదర్శులు తెలిపారు. మండలంలో ఇప్పటివరకు 765మంది రైతులకు 730 ఎకరాల్లో పంట నష్టం నమోదు చేసినట్లు వ్యవసాయ శాఖ అధికారులు తెలిపారు. సాలెంపాలెం - వేణుగోపాలపురం రోడ్డు, నారేపాలెం - పిట్టల్లంక రోడ్డు, కోడూరు - విశ్వనాధపల్లి వయా నరసింహాపురం రోడ్డు తుఫానుకు దెబ్బతిన్నట్లు పంచాయతీరాజ్ శాఖ అధికారులు తెలిపారు. అనంతరం పునరావాస కేంద్రాల్లో ఉండి బ్యాంకు ఖాతాలు లేక ప్రభుత్వ సహాయం అందుకోని 83మందికి ప్రభుత్వ ఆర్థిక సహాయం నగదు రూపంలో అందచేశారు. సమావేశంలో ఎంపీడీఓ సుధాప్రవీణ్, తహసీల్దార్ సౌజన్య కిరణ్మయి, ఎస్ఐ చాణక్య పాల్గొన్నారు.

Printed by M R PUBLICATIONS Published by Veerla Sree Ram Yadav on behalf of Veerla Sree Ram Yadav, printed at Rangareddy and Published at Flat No.205, Surabhi Sapphire Apartments, Golconda X Roads, Musheerabad, Hyderabad. Editor Veerla Sree Ram Yadav. Cell: 9347993188